POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్
నియాజ్
**ఉపసంపాదకులు:**
ముహమ్మద్
అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక
The Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి
2
సంచిక
36
వార్షిక చందా
300/-రూ॥

www.akhbarbadrqadian.in

07 సెప్టెంబర్ 2017, 15 జుల్ హజ్ 1438 హి.ఖ, 07 తబూక్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**కరమ్ దీన్ నన్ను శిక్షింపజేయుటకు నాపై న్యాయస్థానములో వాజ్యము వెయును. కొందరు వ్యక్తులు అతనికి సహాయంను అందించెదరు. చివరికి అతడు శిక్షించబడును. ఆ వాజ్యము నుండి నాకు విముక్తి లభించును. చివరికి అదే విధముగా జరిగినది.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

24వ నిదర్శనము: తేది జూన్ 30, 1899వ సంవత్సరమున దైవవాణి అందినది. ముందుగా సృహా తప్పును, తరువాత సొమ్మ సిల్లును, ఆ తరువాత మరణించును. ఈ దైవవాణి ఒక స్వచ్ఛమైన మిత్రుని గూర్చి అని వెంటనే అవగాహన కల్పించడం జరిగింది. వారి మరణం వలన మాకు బాధ కల్గునని కూడ తెలుపడం జరిగింది. అందువలనే మన జమాఅత్ అధిక సభ్యులకు ఈ దైవవాణిని వినిపించడం జరిగింది. అంతేగాకుండా జూన్ 30, 1899 నాటి అల్ హకంలో కూడ ఈ దైవవాణిని ప్రచురించడం జరిగింది. చివరికి జులై 1899లో మా అతి సామిప్యం పొందిన మిత్రులు డాక్టర్ ముహమ్మద్ బోడే ఖాన్ అసిస్టేంట్ సర్జన్ గారు అనుకోకుండా మృత్యువాత పడిరి. ముందుగా సృహా తప్పిరి. తరువాత సొమ్మసిల్లిరి. ఆ తరువాత మృతి చెందిరి. వారి మరణంనకు, ఈ దైవవాణికి మధ్య కేవలం 20 నుండి 22 రెండు రోజుల వ్యత్యాసమే గలదు.

25వ నిదర్శనము: కరమ్‌దీన్ జెహ్లుమి అపరాద నేరమును గూర్చి భవిష్యవాణి అందెను. అతడు నాపై నేరారోపణ చేయుచూ జెహ్లుమిలో వ్యాజ్యము వేసెను. అల్లాహ్ తాలా నుండి అందిన భవిష్యవాణి పదాలు ఈ విధముగా గలవు. **రబ్బి కుల్లి షైయిన్ ఖాదిముక, రబ్బి ఫఅపుజ్‌ని, వన్ సుర్‌ని, వర్ హమ్‌ని.** అదే విధముగా మరి కొన్ని దైవవాణులలో ఆ వ్యాజ్యము నుండి గౌరవముగా బయటపడు సందేశములు కూడ గలవు. చివరికి అల్లాహ్ తాలా తన వాగ్దానము ప్రకారము నన్ను ఆ వ్యాజ్యము నుండి నిరపరాధిగా నిరూపించబడ్డాను.

26వ నిదర్శనము: కరమ్ దీన్ జెహ్లుమి అపరాద నేరమును నుండి నిరపరాధిగా నిరూపించబడ్డాను. నాపై ఈ వ్యాజ్యమును గుర్దాస్‌పూర్ జిల్లాలో చందులాల్, ఆత్మరామ్ న్యాయమూర్తుల సమక్షంలో మోపగా, నిరపరాధిగా నిరూపించబడెదవని భవిష్యణి అందినది. కావున చివరికి ఆదే విధముగా నిరపరాధిగానే నిరూపించబడ్డాను.

27వ నిదర్శనము: కరమ్ దీన్ జెహ్లుమి శిక్షించబడునని అతని గూర్చి భవిష్యవాణి అందినది. ఆ భవిష్యవాణి ప్రకారమే చివరికి అతడు శిక్షించబడ్డాడు. ఈ విషయమును గూర్చి నా పుస్తకము మవాహిబు ర్రహ్మాన్ పుట 129లోని 8వ వరసలో చూడుము. ఈ మూడు భవిష్యవాణులను గూర్చి ఎంతో స్పష్టముగా అందులో వివరించడం జరిగింది. భవిష్యవాణి ఫలితము వెలువడక ముందే ఈ పుస్తకము తన రచనను పూర్తి చేసుకొని ప్రచురితమై అందుబాటులోకి వచ్చినది. పుస్తకములో ప్రచురించిన భవిష్యవాణి పదాలు ఈ విధముగా గలవు.

అనువాదము: పైన పేర్కొనబడిన నిదర్శనాలలో ఇది కూడ ఒక నిదర్శనము. వివేకవంతుడైన, విజ్ఞానవంతుడైనా అల్లాహ్ ఒక అసత్యునిగూర్చి అతని అసత్య ఆరోపణను గూర్చి నాకు తెలియజేయడం జరిగింది. ఈ వ్యక్తి నన్ను అవమానించుటకు నాపై దాడి చేయును, కాని చివరికి అతడే నా నిదర్శనానికి కారణమగును. అంతేగాకా ఈ శత్రువు తాను విజయము పొందుతూ నన్ను అవమాన పరుచటకు, నాకు నష్టమును చేకూర్చుటకు ముగ్గురు వ్యక్తులను సహాయకులుగా ఎంచుకొనునని అల్లాహ్ తాలా మూడు స్వప్నాల ద్వార ఆ వాస్తవమును నాపై బహిర్గత పర్చేను. మొత్తానికి నేను ఒక దోషిగా న్యాయస్థానములో ప్రవేశింపజేసినట్లుగా ఒక స్వప్నమును చూశాను. అదే విధముగా చివరికి కొంత కాలము తరువాత నిర్దోషిగా నిర్ణయించబడుదువని కూడ ఆ స్వప్నములో తెలుపబడెను. కాని ఆ అసత్య కథనాలు వల్లించు అతని మిత్రులపై ఎలాంటి ఆపద రాదు అని కూడ నాకు శుభవార్త అందించెను. నేను స్వప్నాలను, దైవవాణులను సమయం కన్న ముందే ప్రచురించాను. నేను ప్రచురించిన పత్రికలలో ఒక పత్రిక పేరు అల్ హకమ్ కాగా, మరొక పత్రిక పేరు అల్ బదర్. ఆ తరువాత నేను ఈ భవిష్యవాణి ఎప్పుడు పూర్తి అగునని ఎదురుచూస్తు ఉండిపోయాను. కాని చివరికి ఒక సంవత్సరము తరువాత కరమ్ దీన్ చేతుల మీదుగా ఈ వ్యాజ్యము మోపబడినది. ( అనగా అతడు నాపై అన్యాయముగా అపరాద నేరమును మోపడం జరిగింది.) అతడు నాపై నేరారోపణ వ్యాజ్యము మోపడంతో నేను ప్రచురించిన భవిష్యవాణి లో ఒక భాగం పూర్తి అయినది. మిగితా రెండు భాగాలు పూర్తి కావలసి ఉన్నది. అనగా నేను నిరపరాధిగా బయటపడడం, కరమ్ దీన్ శిక్షించబడడం. ఇవి కూడ అతి త్వరలోనే పూర్తి గావించబడును. ఈ లిఖిత పూర్వమైన వరసతో తెలియునదేమనగా ఈ పుస్తక ప్రచురణ వరకు నాకు కరమ్‌దీన్ వ్యాజ్యమును గూర్చి, ఆ వ్యాజ్యము నుండి విముక్తిని గూర్చి, అతని శిక్షను గూర్చి ఏమాత్రం తెలియదు. ఇదంతయు కేవలం భవిష్యవాణిని ఆధారము చేసుకొని మాత్రమే వ్రాసాను. పైన అరబిలో పేర్కొనబడిన భవిష్యవాణికి ఇది అనువాదము. కరమ్ దీన్ నన్ను శిక్షింపజేయుటకు నాపై న్యాయస్థానములో వాజ్యము వెయును. కొందరు వ్యక్తులు అతనికి సహాయంను అందించెదరు. చివరికి అతడు శిక్షించబడును. ఆ వాజ్యము నుండి నాకు విముక్తి లభించును. చివరికి అదే విధముగా జరిగినది. కావున ఈ భవిష్యవాణి ఎంతటి రహస్యమును బహిర్గతము చేసినదో ఆలోచించండి. నా గౌరవమును శత్రువు అవమానమును తెల్పునట్టి ఈ భవిష్యవాణిని తయారు చేయడం మానవునికి గాని, దెయ్యానికి గాని సాధ్యమగునా?.

**(హఖీఖతుల్ వహి, రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 223-226)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం:

## ఆ మహోపకారిపై నీవు ప్రతి రోజు వందల కొలది దురూదులు పంపుము -పవిత్ర ముహమ్మద్ ముస్తఫా ప్రవక్తల నాయకుడు.

కూర్పు: ఖురైష్ అబ్దుల్ హకీం గారు, బెంగుళూరు.

అల్లాహ్ తాలా అనుగ్రహము వలన నేడు మానవులు సాంకేతిక రంగములో అభివృద్ధి సాధిస్తున్నారు. నూతన ఆవిష్కరణల వలన ప్రపంచము మొత్తము ఒక కుగ్రామముగా మారింది. ఈ వాస్తవాన్ని ఎవ్వరు కూడ తిరస్కరించలేరు. అంతేగాకుండా నేటి మానవుడు ఆధ్యాత్మికముగా, ప్రవర్తనల పరంగా, సోదరభావం, సానుభూతి పరంగా రోజు రోజుకు దిగ జారుతున్నాడనే చేదు సత్యమును కూడ ఎవ్వరు తిరస్కరించలేరు. ప్రపంచములో వర్గ పోరు, ధార్మిక పోరు లేని దేశాలు, సమాజాలు లేవు. చివరికి ఈ విద్వేశానికి, శత్రుత్వానికి కారణం ఏమిటి? అనే ప్రశ్న తలెత్తుతుంది. ఒకవేళ మనము పరిశీలన దృష్టితో చూసినచో ఒక ధర్మము వారు మరొక ధర్మ స్థాపకులను గౌరవించడం లేదు. కాని ప్రపంచ చరిత్రను చూసినచో సంపూర్ణ మార్గదర్శకులైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఒక్కరే పవిత్ర ఖుర్‌ఆన్ బోధనల ఆధారముగా దేవుని వైపు నుండి అవతరించిన అవతార పురుషులందరు దేవుని సత్యవంతులైన, పరిశుద్ధులైన దాసులని, దేవుడు వారితో సంభాషించేవాడని అందుకే ఆ పావన పురుషులను కేవలం గౌరవించడమే గాకుండా స్వచ్ఛమైన మనస్సుతో వారిని దేవుని అవతారులుగా నమ్మాలని ప్రపంచము మొత్తమునకు చాటి చెప్పిరి. దేవుని అనుగ్రహమును పొందుటకు ఇదొక్కటే సరైన మార్గము. ఒకవేళ నేడు మానవులందరు మన సంపూర్ణ మానవుని బోధనలను అనుచరించడం ప్రారంభించినచో ప్రపంచము మొత్తము శాంతికి నిలయమవుతుంది. ఇన్షా అల్లాహ్.

సయద్నా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతో వస్సలాం ఇట్లు ఉపదేశించిరి:

“ నేడు ఆకాశం క్రింద కేవలం ఒకే ప్రవక్త, ఒకే గ్రంథము (మార్గదర్శనము కోసం) గలదు. అనగా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం. ప్రవక్తలందరిలో ఉన్నతులు, గొప్పవారు. సందేశహరులందరిలో పరిపూర్ణులు, ప్రావీణ్యులు. ప్రవక్తల నాయకుడు, మానవ జాతిలో శ్రేష్టుడు. వీరిని అనుసరించడం వలనే దేవుడు లభిస్తాడు.”

**(బరాహీనే అహ్మదియ్య పుట 535, అనుబంధమునకు అనుబంధము)**

మరల ఇట్లు తెల్పిరి:

“ ఆ సందేశహరుడే అనాగరిక మానవులను నాగరిక మానవులుగా, నాగరిక మానవుల నుండి సత్ప్రవర్తనలు గల మానవులుగా తీర్చిదిద్దిరి. అనగా నిజాయితి, సత్ప్రవర్తనల మూల కేంద్ర స్థాయికి చేర్చిరి. ఆ తరువాత సత్ప్రవర్తనలు గల మానవుల నుండి దైవాంశ సంభోధికులుగా పరివర్తింప జేసిరి. ఆ సందేశహరుని, ఆ ప్రత్యక్ష సాక్షుని అనుసరణలో వేలాది మృతులు, నాస్తికులు, బహుదైవారాధకులు, దుష్ట దుర్మార్గులు మరో జన్మను పొందిరి. ” **(తబ్లీఘ్-ఏ- రిసాలత్, సంపుటి 6, పుట 9)**

మన సందేశహరుల నాయకుడు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం “హజ్జతుల్ విధా” (హజ్ వీడుకోలు) సమయంలో “మన” ప్రాంతపు మైదానములో చేసిన జీవనోన్మాణమైన ప్రసంగపు ప్రతి పదం ముహమ్మదియ్య సమాజానికి, ఇస్లాం విజయానికి నాంది పలుకునవి. నేడు ప్రపంచము మొత్తము మీద కేవలం అహ్మదియ్య జమాఅత్ ఒక్కటే ముస్లిం సమాజపు ప్రాతినిథ్యంను వహిస్తూ స్వచ్ఛమైన ఖిలాఫత్ యొక్క సంపూర్ణ ఆధ్వర్యములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మహోపకారాలను వ్యాపింపజేయుచున్నది.

మన ప్రియతమ నాయకులు, ప్రాణ దాత హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రధమైన పరోపకారాలతో ప్రభావితులై భారతదేశములో గల మైసూర్ విశ్వ విద్యాలయపు ప్రొఫెసర్ కే. ఎస్ రామ క్రిష్ణారావు తమ పుస్తకము Muhammad The Prophet of Islam లో ఈ విధముగా వ్రాసిరి.

There Is Muhammad the buisnessman.

అనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఆదర్శవంతమైన వ్యాపారకర్త.

Muhammad the statesman.

అనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గొప్ప రాజ్య తంత్రజ్ఞులు.

Muhammad the orator.

అనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గొప్ప వాగ్దాటి గల వక్త.

Muhammad the reformer.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సాయుధుడు.

. Muhammad the refuge of orphans.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గొప్ప ఆపన్న హస్తులు.

Muhammad the protector of slaves.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాము అలైహి వసల్లం మానవ హక్కుల పరిరక్షకులు.

Muhammad the emancipator of women.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిళ హక్కుల సంరక్షకులు.

Muhammad the judge.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గొప్ప న్యాయమూర్తి.

Muhammad the saint.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తల నాయకుడు.

చివరిగా అల్లాహ్ తాలాతో చేయు దుఆ ఏమనగా, అతడు మనలను హజ్రత్ ముహమ్మద్-ఏ- అరబి సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను మనస్పూర్తిగా ఆచరించే భాగ్యమును కల్పిస్తూ, వారి ఉపకారములను ప్రపంచ నలుమూలలో వ్యాపింపజేయు భాగ్యమును ప్రసాధించుగాకా! (ఆమీన్) .

### 123వ జల్సా సాలాన ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 123వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **29, 30, 31 డిసెంబర్ 2017 ( శుక్ర, శని, ఆది వారాలు)** తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము పుడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

# జుమా ప్రసంగము

అల్లాహ్ తాలా దయ, అనుగ్రహము వలన గత వారము జల్సా సాలాన ఇంగ్లాండ్ విజవంతముగా నిర్వహించదమైనది. జల్సా నిర్వాహాణ మూడు రోజులలో మనము అల్లాహ్ తాలా అనుగ్రహములు, శుభములతో కూడిని వర్షమును వీక్షించినాము. వాతవరణం మరియు ఇతర కొన్ని కారణాల వలన కొంత వరకు ఆంధోళన చెందిన కూడ అల్లాహ్ తాలా తన అనుగ్రహము వలన పరిస్థితుల చెడు ప్రభావం నుండి కాపాడెను. జల్సాలో పాల్గొన్న ప్రతి ఒక్కరు దేవుని సహాయ సహకారాలను గ్రహించారు. ఈ విషయమై మనము అల్లాహ్ తాలాకు ఎన్ని కృతజ్ఞతలు తెల్పిన తక్కువే అగును.

బెనీన్ నుండి జల్సాలో పాల్గొన్న జాతీయ వ్యవహారాల శాఖ మాజి మంత్రి మరియు ప్రధాన మంత్రి కార్యలయ మాజి కార్యదర్శి "శ్రీమతి మర్యమ్ బూని జయాలు గారు" ప్రస్తుతం ఒక సినియర్ మంత్రికి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వారు తమ అభిప్రాయాలను ఇట్లు వ్యక్త పర్చిరి: "ఈ జల్సా ద్వారా నాకు జమాఅత్ అహ్మదియ్యను చాలా క్షుణ్ణముగా అర్థం చేసుకునే అవకాశం లభించింది. జల్సా ఏర్పాట్లను చూసి నేను చాలా ప్రభావితం చెందాను. సేవకుల నిర్వాహాణ ప్రామాణికము కూడ చాలా మేరుగ్గా ఉంది. సేవకుల అభిమానంను చూసి నేను ఆశ్చర్యపోయాను."

అదే విధముగా కిరోషియన్ బృందంలో గల ఒక మహిళ అతిథురాలు "శ్రీమతి కత్రినా సలిక్ గారు " తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: " గతంలో నేను చర్చిలో నన్‌గా (క్రైస్తవ సన్యాశిరాలుగా) సేవలందించితిని." ( ప్రస్థుతం సత్యాన్వేషణలో ఉన్నారు) మరల ఇట్లనిరి: " జల్సా వాతరణం, ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శన శాలలు, జమాఅత్‌ను గూర్చి సేకరించిన ఇతర వివరాలు నా మేధస్సును తేరిచాయి. అతి త్వరలోనే నా సత్యాన్వేషణ ప్రయాణం ముగింపుకు చేరుకోబోతుందని నేను భావిస్తున్నాను." మరల ఇట్లనిరి: " అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారి ప్రసంగం నన్ను ఆలోచించునట్లు చేసింది. అందుకే నేను అన్ని విషయాలను క్షుణ్ణముగా ఆధ్యాయనం చేస్తున్నాను. "

మొత్తానికి ఏది ఏమైప్పటికి సేవకుల ప్రభావం తప్పకుండా ఇతరులపై పడుతుంది. ప్రతి న్యాయ ప్రియుడు ఈ విషయంను అంగీకరించును. ఇలా నిశబ్ధ వాతవరణం ద్వారా ఇస్లాం ప్రచారం చేసిన సేవలకులకు, జల్సాలో పాల్గొన్నవారందరికి అల్లాహ్ తాలా తగిన ప్రతిఫలం అదించుగాకా!. మనము ప్రత్యేకముగా వేల సంఖ్యలో సేవలందించిన సేవకులను అనగా పిల్లలు, యువకులు, స్త్రీ, పురుషులు, వృద్ధులను గూర్చి దుఆలు చేస్తుండాలి.

నమాజ్‌ల తరువాత కొన్ని జనాజ నమాజ్‌లను చదువించెదను. మొదటి జనాజ గౌ॥ సాహిబ్జాది జకియా భేగం గారిది. వీరు కర్నల్ మిర్జా దావూద్ అహ్మద్ గారి శ్రీమతి, మరియు హజ్రత్ నవాబ్ అమతుల్ హఫీజ్ భేగం మరియు నవాబ్ అబ్దుల్లా ఖాన్ గార్ల కుమార్తే. వీరు జులై 23వ తేదిన తాహిర్ హార్ట్ ఇన్‌స్టూట్యూట్‌లో 94 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

రెండవ జనాజ నమాజ్ గౌ॥ తారీఖ్ మస్ ఊద్ మురబ్బి సిల్‌సిలా గారిది. వీరు గౌ॥ మసుఊద్ అహ్మద్ తాహిర్ గారి కుమారుడు. వీరు నజారత్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియాలో మరబ్బిగా సేవలందించు చుండిరి. జులై 24వ తేదిన రబ్వాలో విధ్యుత్ ఘాతానికి గురై 27 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా వీరికి తన కరుణతో సత్కరించుగాకా!, వీరి స్థాయిని పెంచుగాకా!. వీరి శ్రీమతికి కూడ సహనం, ఓర్పు ప్రసాదించుగాకా!. ఇక ముందు కూడ నిస్వార్ధపరమైన, విధేయత గల ఇలాంటి మిష్నరీలను అల్లాహ్ తాలా మనకు అనుగ్రహించుగాకా!. (ఆమీన్).

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 04 ఆగష్టు 2017 (04 జహూర్ 1396 హి.పు) తేదీన బైతుల్ ఫుతుహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అల్లాహ్ తాలా దయ, అనుగ్రహము వలన గత వారము జల్సా సాలాన ఇంగ్లాండ్ విజవంతముగా నిర్వహించదమైనది. జల్సా నిర్వాహాణ మూడు రోజులలో మనము అల్లాహ్ తాలా అనుగ్రహములు, శుభములతో కూడిని వర్షమును వీక్షించినాము. వాతవరణం మరియు ఇతర కొన్ని కారణాల వలన కొంత వరకు ఆంధోళన చెందిన కూడ అల్లాహ్ తాలా తన అనుగ్రహము వలన పరిస్థితుల చెడు ప్రభావం నుండి కాపాడెను. జల్సాలో పాల్గొన్న ప్రతి ఒక్కరు దేవుని సహాయ సహకారాలను గ్రహించారు. ఈ విషయమై మనము అల్లాహ్ తాలాకు ఎన్ని కృతజ్ఞతలు తెల్పిన తక్కువే అగును. మనము అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ఎల్లప్పుడు ప్రయత్నించినప్పుడే మనము వాస్తవముగా అతనికి కృతజ్ఞతలు తెల్పిన వారమగుదుము. సేవకులు కూడ ఇందుకు కృతజ్ఞతలు తెల్పవలెను. ఫలితముగా మనము అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ప్రయత్నించడంతో పాటు ఆ కృతజ్ఞతల కారణముగా మన సామార్థ్యములను కూడ పెంచుకొన్న వారమగుదుము. అదే విధముగా జల్సాలో పాల్గొన్న వారు కూడ దేవునికి కృతజ్ఞతలు తెలుపవలెను. ఫలితముగా వారు కూడ దేవుని అనుగ్రహమును అధికముగా పొందువారగుదురు. వారి జీవితంలో పావనమైన మార్పులను పొందెదరు. అదే విధముగా తమ సేవకై ఏర్పాటు చేసిన సేవకులకు జల్సాలో పాల్గొన్న అతిథులు కూడ కృతజ్ఞతలు తెలుపవలెను. " ప్రజలకు మరియు దేవుని దాసులకు కృతజ్ఞతలు తెలుపనివారు అల్లాహ్‌కు కూడ కృతజ్ఞతలు తెలుపని వారే అగుదురు" అని ఆ॥ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిరి.

(సునన్ అత్తిర్మీజి అబ్‌వాబుల్ బిర్రు వస్సలాతు, బాబ్ మా జాఆ ఫిషుక్రి, లిమన్ అహసన్ ఇలైక. హదీస్ సంఖ్య 1954)

కావున ఈ ప్రవచనము ప్రకారము జల్సాలో పాల్గొను వారందరు సేవకులకు కృతజ్ఞతలు తెలుపవలెను.

నేను ముందే తెల్పినట్లుగా సేవలు చేయు భాగ్యము పొందువారు కూడ అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలియజేయవలెను. ఎందుకనగా వారికి అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు, తమ ధార్మిక సమ్మేళనం కోసం వచ్చిన వారికి, ధార్మిక విజ్ఞానంను గూర్చి నేర్చుకొనుటకు వచ్చిన వారికి సేవలందించు భాగ్యమును కల్పించెను.

వాస్తవానికి జల్సా సాలాన నిర్వాహాణ యొక్క ముఖ్య ఉద్దేశములోని ఒక ఉద్దేశము కూడ కృతజ్ఞతలతో కూడిన భావాలతో పరస్పరం సోదరభావంను పెంపొందించుకోని ఉదాహరణగా నిలవడం. ఈ ప్రేమాభిమానాలు, సోదరభావాలను మనము మన వారితో పాటు ఇతరుల పట్ల ప్రదర్శించినప్పుడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జల్సాలో పాల్గొనే అతిథులను కూడ ప్రభావితం చేస్తుంది. అదే విధముగా ఉపన్యాసాలు, ధార్మిక కార్యక్రమాలే కాకుండా ప్రతి అహ్మదీయుని నడవడి కూడ ఇతరులను మంత్ర ముగ్ధలను చేస్తుంది. ఫలితముగా ముస్లిమేతరులు కూడ ఈ విషయాన్ని " ఇస్లాం వాస్తవ బోధనలకు

ప్రతి రూపం మాకు జల్సాలో కనిపించింది, బాలల నుండి వృద్ధుల వరకు అందరు తమ తమ పరధిలో అసాధరణమైన రీతిలో సేవలందించారు. అదే విధముగా జల్సా ప్రాంగణములోకి ప్రవేశించు వారు ఎలాంటి అలజడి, ఆత్రుత లేకుండా నిశబ్ధముగా ప్రవేశిస్త కార్యక్రమాల నుండి ప్రయోజనం పొందుచున్నారు. ఈ దృశ్యాలను చూసి మేము చాలా ప్రభావితులమైనాము" అని వారి అభిప్రాయాలలో వెల్లడిస్తూంటారు. ఈ నడవడి ఒక ప్రపంచీకున్ని తప్పక ఆశ్చర్యమునకు గురి చేయును. జల్సాలో పాల్గొనే ముస్లిమేతరులు ఈ ఆధ్యాత్మిక వాతవరణంలో పులకించి, ఈ బోధనలే స్వచ్ఛమైన ఇస్లాం బోధనలైనచో ప్రపంచానికి వీటి అవసరం ఎంతైనా గలదని వారి వారి అభిప్రాయాలను వ్యక్తపరుస్తూనే ఉంటారు. వాటిలో కొన్నింటిని నేను మీ ముందు ప్రస్తావించెదను.

బెనీన్ నుండి జల్సాలో పాల్గొన్న జాతీయ వ్యవహారాల శాఖ మాజి మంత్రి మరియు ప్రధాన మంత్రి కార్యలయ మాజి కార్యదర్శి " శ్రీమతి మర్యమ్ బూని జయాలు గారు" ప్రస్తుతం ఒక సినియర్ మంత్రికి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వారు తమ అభిప్రాయాలను ఇట్లు వ్యక్త పర్చిరి: "ఈ జల్సా ద్వారా నాకు జమాఅత్ అహ్మదియ్యను చాలా క్షుణ్ణముగా అర్ధం చేసుకునే అవకాశం లభించింది. జల్సా ఏర్పాట్లను చూసి నేను చాలా ప్రభావితం చెందాను. సేవకుల నిర్వాహణ ప్రామాణికము కూడ చాలా మేరుగ్గా ఉంది. సేవకుల అభిమానంను చూసి నేను ఆశ్చర్యపోయాను." మరల ఇట్లనిరి: " నేను నిర్వాహణ వ్యవస్థను ఎంతో క్షుణ్ణముగా పరిశీలించాను. (లోపాలను అన్వేషించు దృష్టితో చూస్తుంటారు) అయినా కూడ ఇంత పెద్ద జల్సాలో నాకు ఎలాంటి లోపము కనిపించలేదు. అన్ని విభాగాలను పరిశీలన దృష్టితో చూసాను. కాని అన్ని విభాగాల నిర్వాహణ వ్యవస్థ ఎంతో ఉత్తమముగా, ఉన్నత ప్రామాణికములను కల్గినట్లుగానే ఉన్నాయి. నేను సేవకులను పరిశీలన దృష్టితో చూడగా చిన్నలు, పెద్దలు, యువకులు, వృద్ధులు, స్త్రీలు, పురుషులు అందరు ఇతరులకు విశ్రాంతి కల్గించుటలో నిమగ్నమవడంను గమనించాను. ప్రతి ఒక్కరు తమ విశ్రాంతిని వీడి ఇతరులకు విలాసవంతమైన సౌకర్యాలు కల్పించుటకు ప్రయత్నిస్తున్నారు. అతిథులకు సేవలు చేస్తూ ఆనందంతో పొంగిపోర్లే ఆ చిరునవ్వులు చిందించే ముఖములను నేను నా జీవితంలో ఎన్నడు మరచిపోను. ఈ జ్ఞాపకాలు నా జీవితాంతం గుర్తుంటాయి. ఈ ఆధిపత్యం మా దేశంలో కూడ నెలకొనాలని నేను కోరుకుంటున్నాను. జమాఅత్ అహ్మదియ్య ఒక విద్యా సంస్థ. ఇందులో అన్ని దేశాల యువకులు వివిధ రంగాల విద్యలను అభ్యసించ వచ్చును."

మరల ఇట్లనిరి: '' ఆధ్యాత్మిక దృష్ట్యా చూసినను నలువైపుల సోదరభావమే కనిపిస్తుంది. దీని ద్వార ఆధ్యాత్మిక మరింత శోభిస్తున్నది. ఈ వాతవరణమును నేను నా జీవితంలో మొదటిసారి ఆస్వాదించాను. బహుశా నూతనంగా పాల్గొన్న అతిథులందరు కూడ ఈ వాతవరణమును మొదటిసారి ఆస్వాదించి ఉండవచ్చును. అహ్మదియ్యత్ ప్రవేశపెట్టుచున్న ఇస్లాం ధర్మమమే ప్రపంచములో శాంతిని స్థాపించగలదు. పైగా ప్రపంచ సమస్యలన్నింటికి పరిష్కార మార్గమును చూపగలదు."

మరల ఇట్లనిరి: ''జమాఅత్ అహ్మదియ్య ఇమాం మహిళల ప్రాంగణములో ప్రసంగించిన ప్రసంగము నన్ను ఆలోచింపజేసింది. ఇతర ముస్లిం వర్గీయులలో మహిళల స్థానం బానిసలను పోలి ఉండును. కాని జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు మహిళలను ఉపధ్యాయురాల్లుగా వర్ణిస్తూ, ప్రపంచపు భావి తరాల పౌరులుగా ఎదగవలసిన వారి విద్యా, వికాసం మరియు శిక్షణల బాధ్యతలను అప్పగించిరి. అనగా భావితరాల ప్రాపంచిక, ఆధ్యాత్మిక భవిష్యత్తు మహిళల చేతిలో గలదు." మరల ఇట్లనిరి: " చాలా పెద్ద స్థానమును మహిళలకు కేటాయించడం జరిగింది. ఈ ఆలోచనల ద్వారనే ఒక ప్రశాంతమైన, ఆహార్లదకరమైన సమాజమునకు పునాది వేయవచ్చును."

అదే విధముగా గోయిటా మాలా జాతీయ పార్లమెంట్ సభ్యురాలు "శ్రీమతి ఇలియానా కలెస్" గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వ్యక్తపర్చిరి: "జల్సాలో పాల్గొనడం ఒక అద్భుత, ఆశ్చర్యకరమైన అనుభవము నిచ్చింది. ఇస్లాం ధర్మము మరియు జమాఅత్ అహ్మదియ్యను గూర్చిన నా ఆలోచనలు పూర్తిగా మారిపోయాయి. హింసా, విద్వేషములతో కూడిన విద్యను బోధించునని ఇస్లాం ధర్మమును గూర్చి మీడియా అసత్యకరమైన, అతి భయంకరమైన ఆలోచనలను వ్యాపింపజేస్తుంది. కాని మేము ఈ జల్సాలో స్వచ్ఛమైన ఇస్లాం బోధనలకు అనుకూలమైన ఆచరణాత్మక నడవడిని చూసాము. జమాఅత్ అహ్మదియ్య నినాదం " అందరిని ప్రేమించు– ఎవ్వరిని ద్వేషించకు" ద్వారనే ప్రపంచ శాంతి, సౌభ్రాంతృత్వం, సోదర భావం, సమన్యాయం నెలకొనును." మరల ఇట్లనిరి:" వేల మంది అతిథులకు సేవలు చేయుచున్న సేవకులను చూసినచో ఒక అద్భుత దృశ్యం కనిపిస్తుంది." మరల వారు మహిళల నుద్దేశించి నేను చేసిన ప్రసంగము అనగా మహిళల స్థానము, తల్లుల పాదాల క్రింద పిల్లలకు స్వర్గం గలదు అనే విషయాలను గూర్చి తన అభిప్రాయాలను తెల్పుచూ ఇట్లనిరి: " నేను పురుషుల ప్రాంగణంలో కన్న మహిళల ప్రాంగణములో ఎక్కువ సౌకర్యమును, స్వేచ్ఛను, విశ్రాంతిని పొందినాను. మహిళల గౌరవము, వారి రక్షణ, వారి స్వేచ్ఛను కాపాడడం ఇస్లాం ధర్మము యొక్క అందమైన, ఆదర్శవంతమైన బోధనలకు నిదర్శనం." మరల ఇట్లనిరి: " నేడు నేను ఇస్లాం యొక్క ఈ సుందరమైన, సౌభ్రాంతృత్వంతో కూడిన బోధనల భావాలను వెంట తీసుకెళ్ళుచున్నాను. "

అదే విధముగా కోస్టారికా జాతీయ విశ్వవిద్యాలయపు ప్రొఫెసర్ "శ్రీమతి, శ్రీ సోర్జియో మాయా గారు" తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: " నేను జల్సాలో ఇస్లాం యొక్క నూతన రూపంను వీక్షించాను. పరస్పర ప్రేమాభిమానాలు, సోదరభావంను పెంపొందించుటలో ఆదర్శముగా నిలిచి, తమ విశ్వాసాలకు ఆచారణాత్మక రూపంను దాల్చిన ముసల్మానులలోని మరొక వర్గమును నేను ఇక్కడ చూసాను. అహ్మదియ్య జమాఅత్ ఇస్లాం యొక్క స్వచ్ఛమైన, సుందరమైన బోధనలకు ఆచారణాత్మక నమూనను ప్రవేశపెట్టుచూ, తమ నినాదమును వాస్తవముగా ఆచరించి చూపునని నేను మా ప్రాంతములో, మా విద్యార్థులకు తెలియజేయుదును." ఇలాంటి అతిథులే మన ప్రచారమునకు దోహద పడుదురు.

అదే విధముగా కోస్టారికా పార్లమెంట్ సభ్యుని కార్యదర్శి "శ్రీమతి, శ్రీ డగ్లస్ మోంటి రోసో గారు" తమ అభిప్రాయమును ఈ విధముగా వ్యక్తపర్చిరి: " నేను జల్సాలో అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారి ప్రసంగమును ఎంతో ఆసక్తిగా, శ్రద్ధతో ఆలకించాను. తమ శత్రువులను క్షమించడం వలన, వారి కోసం దుఆ చేయడం వలన మనస్సు అసూయ, కుట్రలతో పరిశుద్ధమగును అనే వారి హితోపదేశము నన్ను ఎంతగానో ప్రభావితున్ని చేసింది." ( మనకు ఈ బోధనలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నేర్పిరి.) మరల ఇట్లు తెల్పిరి: " ప్రపంచ శాంతి స్థాపనకు ఈ అంశమే మూల కారణమగును. ఇక్కడి ఉపన్యాసాలతో నాకు ఆధ్యాత్మిక, విజ్ఞాన పరమైన ప్రయోజనం చేకూరింది. స్వచ్ఛమైన ఇస్లాం బోధనల అవగాహణ, వాటి ఆచారణాత్మక ఉదాహరణలు కూడ ఈ జల్సాలోనే నాకు లభించాయి."

అదే విధముగా హేటీ దేశపు ప్రధాన మంత్రి ప్రతినిధి "శ్రీమతి, శ్రీ జోజుఫ్ పేయరే గారు " తమ అభిప్రాయమును ఈ విధముగా వ్యక్త పర్చిరి. " జల్సాలో పాల్గొనుటకు ముందు వీరు ఎలాంటి ముసల్మానులు?, అక్కడికి వెళ్ళినచో నా పరిస్థితి ఎలా ఉండును?. అని రకరకాల ఆలోచనలు నా మదిలో కదిలాడాయి. కాని నేను జల్సాలో పాల్గొన్న తరువాత నాలో కల్గిన అనుమానాలు, భయాందోళనలు అన్ని దూరమైయ్యాయి. ప్రతి ఒక్కరు సాధారణతత్వంను , వినమ్రతను ప్రదర్శించసాగిరి. నలు వైపుల సోధర భావంతో కూడిన వాతవరణం." మరల వారిట్లనిరి: " నేను ధార్మిక వ్యక్తిని కాను, అయినా కూడ నేను ఈ జల్సాలో పాల్గొన్న తరువాత, అహ్మదియ్య జమాఅత్ ఇమాంను కలిసిన తరువాత స్వచ్ఛమైన ధర్మము ఏదైన ఉన్నచో అది కేవలం ఇస్లాం, అహ్మదియ్యత్ అనే భావనలు నా మదిలో కలిగాయి."

మరల బోర్కినా ఫాసూకు చెందిన మానవ హక్కుల కమీషన్ అధ్యక్షులు "శ్రీమతి, శ్రీ జూకో మోరే గారు " జల్సాలో పాల్గొని తమ అభిప్రాయమును ఈ విధముగా తెలియజేసిరి: '' జల్సాలో పాల్గొనుటకు నన్ను ఆహ్వానించినపుడు నేను ముస్లింను కాదు, జమాఅత్ సభ్యుడిని అంతకన్న కాదు. అయినా కూడ నన్ను ఎందుకు జల్సాకు ఆహ్వానిస్తున్నారని నేను

చాలా ఆశ్చర్యపోయాను. కాని ఇక్కడికి వచ్చాక అహ్మదియ్య జమాఅత్ కులమతాలకు, రంగు, రూపాలకు అతీతముగా తమ ప్రేమాభిమానాల హస్తమును విస్తరిస్తుందని తెలిసింది. ప్రతి ఒక్కరి పట్ల ప్రేమానురాగాలను చూపుతుంది. అందరికి ఒకే విధమైన గౌరవ మర్యాదలను ఇస్తుంది. అందరి శ్రేయస్సును గూర్చి ఆలోచిస్తుంది." మరల వారిట్లనిరి: "నేను ఎంతో మంది ధార్మిక నాయకుల ఉపన్యాసాలను విన్నాను. కేవలం వారి ధర్మమే సత్యముపై ఉన్నదనే భావనతో వారు ఉపన్యసిస్తుంటారు. పైగా వారు ఇతరుల మనోభావాలతో ఆడుకుంటారు. కాని నేను అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారి ఉపన్యాసమును ఎంతో శ్రద్ధతో, ఆసక్తితో ఆలకించాను. వారి ప్రసంగపు కేంద్ర బింధువు, సారాంశము కేవలం "ప్రపంచ శాంతి స్థాపనకు పాటుపడడం" పైనే గలదు. ఈ బోధనల వలనే ప్రపంచములో శాంతి నెలకొనును. అప్పుడే మనము ఉగ్రవాదమును, అన్యాయమును అంతమొందించ గలము."

అదే విధముగా కిరోషియన్ బృందంలో గల ఒక మహిళ అతిథురాలు "శ్రీమతి కత్రినా సలిక్ గారు " తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: "గతంలో నేను చర్చిలో నన్‌గా (క్రైస్తవ సన్యాశిరాలుగా) సేవలందించితిని." (ప్రస్థుతం సత్యాన్వేషణలో ఉన్నారు) మరల ఇట్లనిరి: "జల్సా వాతరణం, ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శన శాలలు, జమాఅత్‌ను గూర్చి సేకరించిన ఇతర వివరాలు నా మేధస్సును తెరిచాయి. అతి త్వరలోనే నా సత్యాన్వేషణ ప్రయాణం ముగింపుకు చేరుకోబోతుందని నేను భావిస్తున్నాను." మరల ఇట్లనిరి: "అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారి ప్రసంగం నన్ను ఆలోచించునట్లు చేసింది. అందుకే నేను అన్ని విషయాలను క్షుణ్ణముగా ఆధ్యాయనం చేస్తున్నాను. "

కిరోషియా బృందములో వచ్చిన అంతర్జాతీయ వ్యాపార నిర్వాహణ విద్యనభ్యసిస్తున్న ఒక విద్యార్థి తన అభిప్రాయమును ఈ విధముగా వ్యక్త పర్చెను: "జల్సా నిర్వాహణ విధానము, పరస్పర సోదరాభిమానాలను చూసి మేము చాలా ప్రభావితులమైనాము. జల్సా సమయంలో బాలలు ఎంతో ఉత్సాహంతో సభికులకు మంచినీరు అందించు విధానము మరియు వాతవరణము అనుకూలముగా లేకున్నను పార్కింగ్ నిర్వాహణలో నిమగ్నమై ఉన్న విధానము, పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుటకు చేయుచున్న ప్రయత్నాలు మొ॥నవి మాపై చెరుగని ముద్రను వేశాయి." మరల వారిట్లు తెల్పిరి: "వారు మొదటి సారిగా అహ్మదియ్య జల్సాలో పాల్గొనిరి. అయినను వారు ఈ జ్ఞాపకాలను ఎన్నడు మరచిపోమని తెలియజేసిరి. (వీరితో ఆ దేశ జమాఅత్ సభ్యులు శాశ్వతముగా సంప్రదింపులు కొనసాగిస్తుండాలి).

గత సంవత్సరము కూడ కిరోషియా నుండి ఒక జంట జల్సాలో పాల్గొనుటకు వచ్చినది. వారు వయస్సులో పెద్దవారు. వారు ముస్లింలు, వారు ఈ సంవత్సరము కూడ జల్సాలో పాల్గొన్నారు. వారు నన్ను కలిసినప్పుడు ఇట్లనిరి: "గత సంవత్సరము మేము ముసల్మానులుగా జల్సాలో పాల్గొన్నాము, కాని ఈ సంవత్సరము అహ్మదియ్య ముసల్మానులుగా జల్సాలో పాల్గొన్నామని తెల్పిరి. " జల్సాలో అల్లాహ్ తాలా అనుగ్రహము అధికముగా కురిస్తుంది. ఫలితముగా జల్సాలో పాల్గొన్న వారిలో కొందరు బైఅత్ కూడ చేస్తారు.

ఫలిప్పాయిన్ నుండి అక్కడి కాంగ్రెస్ సభ్యుడు ఒకరు సాల్వా దూర్ బెలారో జూనియర్ గారు కూడ ఈ సంవత్సరము జల్సాలో పాల్గొనిరి. వారు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నత స్థాయి పదవిలో ఉన్నారు. వారు తమ అభిప్రాయమును ఇట్లు వ్యక్తపర్చిరి: "నా కన్నులను తెరిపించిన సందర్భమిది. ఈ జల్సాలో చాలా నేర్చుకునే అవకాశం లభించింది. జమాఅత్ సభ్యులు పరస్పరం ప్రేమాభిమానాలతో కలసి మెలసి ఉండడం, పలకరించు కోవడం, పరస్పరం సహకరించుకోవడం వంటి అంశాలెన్నో నన్ను ఎంతగానో ఆనందపర్చినవి."

కావున గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా ఇతరులను ప్రభావితం చేసే మన నడవడికను సాధారణ రోజులలో కూడ కొనసాగిస్తుండాలి. ఈ బాధ్యత ప్రతి అహ్మదీయునిది. కేవలం కొన్ని రోజుల వరకే ఈ నడవడికను పరిమితం చేయకూడదు. జీవితాంతము కొనసాగించుటకు ప్రయత్నిస్తుండాలి. మరల వారిట్లనిరి: "ఈ అనుభవమే ఇస్లాంను గూర్చి ఇంకా తెలుసుకోవాలన్న కుతుహలాన్ని నాలో పుట్టించింది. ఆ కుతుహలమే గతంలో నాకు తెలియని ఇస్లాం బోధనలను గూర్చి నేడు పరిచయం చేసింది. నేను ఈ జల్సాలో పాల్గొన్న తరువాతనే ఇస్లాంను గూర్చి మీడియాలో ప్రసారమయ్యే కథనాలు, బయట చేర్చించుకునే ఇష్టాగోష్టిలన్ని సత్యమైనవి కావని తెలిసింది."

మరల ఐర్లాండ్‌కు చెందిన ఒక జాతీయ వైవిధ్య భరితమైన పోలీస్ ఉన్నతాధికారి "శ్రీమతి, శ్రీ డేరన్ హెూలెట్ కోవెంట్రి గారు" తమ అభిప్రాయమును ఈ విధముగా వ్యక్తపర్చిరి: "జల్సాలో నేను మొదటి సారిగా పాల్గొన్నాను. జల్సాలో నేను దృఢ విశ్వాసం, పుణ్య స్వభావం గల అహ్మదియ్య జమాఅత్ సేవలకులను కలుసుకునే అవకాశం లభించింది." (సేవకుల సేవలను చూపి వీరు చాలా ప్రభావితులైతారు). "వీరు కేవలం 'అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు' అనే నినాదమును కేవలం అక్షర రూపంలో గాకుండా జల్సాలో పాల్గొన్న సేవకులు, సభ్యులందరు నిస్వార్థముగా, స్వచ్ఛందముగా సేవలు చేస్తూ ఆచరణాత్మకముగా చూపించారు. నాకు ఇంతటి సువర్ణ అవకాశమును కల్పించినందుకు నేను మీకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుచున్నాను. జల్సాలో పాల్గొనడం వలన నేను ఇస్లాంను గూర్చి ఆలోచించాను, తెలుసుకున్నాను. మరియు జల్సా కార్యక్రమాల నుండి మనో ఉల్లాసంను పొందాను." మరల ఇట్లనిరి: "అహ్మదియ్య జమాఅత్ ఇమాం ప్రసంగించుటకు ముందు ఆలాపించిన పద్యం కూడ నన్ను ఎంతగానో ఆకట్టుకుంది."

మరల హాలెండ్ నుండి జల్సాలో పాల్గొన్న ఆర్నోడ్ వాన్ డోరన్ గారు తమ అభిప్రాయమును ఇట్లు తెలియజేసిరి: "జల్సా సాలాన వాతవరణం స్నేహ బంధముతో కూడినట్లు గలదు. ఇంత గొప్ప నిర్వాహణ ద్వార నేను చాలా నేర్చుకున్నాను. ఈ సందర్భమున నేను ప్రజలతో కలసి చిరకాలం గుర్తుండే కొన్ని భేటిలలో పాల్గొన్నాను. నింగిలో అనుకూలమైన సందేశము మారుమ్రోగినట్లు సువాసన వెదజల్లుతుంది. యువకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వచ్ఛంధముగా సేవలు అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువకుల సేవలను చూసి నాలో నూతన ఆలోచనలు ఉరకలేసాయి. నేను అసంఖ్యాక ముస్లిం, ముస్లిమేతర కార్యక్రమాలలో పాల్గొన్నాను. కాని యువకులు ఇంత ఉత్సాహముతో సేవలందించు కార్యక్రమమును నేను మొదటి సారిగా చూస్తున్నాను."

మరల యు.కే కు చెందిన క్యూన్స్ కౌన్సిల్ (రాణుల మందిరము)నకు చెందిన ప్రముఖ సీనియర్ బారిస్టర్ డేవిడ్ మార్టిన్ గారు తమ అభిప్రాయమును ఇట్లు వివరించిరి: "నేను తెల్పుచున్న పదాలు నా నోటి మాటలు కావు, అవి నా హృదయ భావాలు. నేటి వరకు నేను ఇలాంటి కార్యక్రమములో పాల్గొనలేదు. ఎంతటి సంస్కరణ వంతులు, ఎంత అందమైన జమాఅత్. నేను నా తల్లి వైపు నుండి యూదుడిని. అయినా కూడ నేను చర్చి ఆఫ్ ఇంగ్లాండ్‌కు కూడ వెళ్ళుతుంటాను. జల్సా సాలాన లాంటి దృశ్యంను ఎక్కడ, ఎప్పుడు చూడలేదని నేను పూర్తి నమ్మకంతో తెల్పుచున్నాను. మీరు ఇస్లాంనకు ఎంతటి ఆదర్శవంతులు. జమాఅత్ అహ్మదియ్య సిద్ధాంతాలను గూర్చి, ఆలోచనలను గూర్చి, వారి జీవన శైలిని గూర్చి ప్రజలకు తెలియజేయుటకు ఇప్పటి వరకు జల్సాను గూర్చి బిబిసి వారు డాక్యుమెంటరి ఎందుకు తయారు చేయలేదని నేను ఆశ్చర్యపోతున్నాను." (బిబిసి వారు ఇప్పుడు డాక్యుమెంటరి తయారు చేస్తున్నట్లు కథనాలు వస్తున్నాయి.)

మరల సేరలెవన్ నుండి ఒక అతిథి అబ్దుల్ కబ్బా కార్గ్‌బో గారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా వెల్లడించిరి: "జల్సా సాలాన నిర్వాహణ వ్యవస్థను చూసి నేను చాలా ప్రభావితుడిని అయ్యాను. ఒకవేళ నేను ఇక్కడికి రాకుండా ఉండి ఉంటే ఎవరైనా నాకు 37 వేల మంది మూడు రోజుల కోసం ఎలాంటి అలజడి లేకుండా ఒక చోట ప్రోగు అయినారని తెల్పినచో ఈ వాస్తవాన్ని నేను అస్సలు నమ్మేవాడిని కాను. కాని ఇక్కడ ఆ పరిస్థితిని నేను నా కళ్ళతో చూసి విస్తూ పోతున్నాను. ఏ విషయంలో కూడ ఏ ఒక్కరు ఎలాంటి పిర్యాదు చేయడంను నేను చూడలేదు. అందరు ఎంతో వినమ్రతతో, వినయంతో సేవలు చేస్తున్నారు."

సేవకులు బాలబాలికలైనా, యువతి, యువకులైనా, వృద్ధులైనా, స్త్రీ, పురుషులైనా అందరు వారి బాధ్యతలను నిర్వహించడం ద్వారా ఒక విధముగా నిశబ్ద ప్రచారం చేస్తున్న వారగుదురు. ఫలితముగా మన సేవకులతో, కార్యకర్తలతో ఇతరులు తప్పకుండా ప్రభావితం చెందుతారు.

ఇవి ముస్లిమేతరుల అభిప్రాయాలు. మన జల్సాలో ప్రభుత్వ ప్రతినిధుల స్థాయిలో ముస్లిం నేతలు కూడ పాల్గొంటారు. వారిలో ఇరువురి అభిప్రాయాలను కూడ మీ ముందు ప్రస్తావించెదను.

జాతీయ అసెంబ్లీ ఘనీకనాకరికి చెందిన డిప్యూటి స్పీకర్ అల్ హాజ్ ముహమ్మద్ వసీం గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: “ జల్సా నిర్వాహణ విధానమును, క్రమ శిక్షణను చూసి చాలా ప్రభావితుడినైనాను. ఎంత వేతికినా ఏ శాఖలో కూడ నాకు ఎలాంటి లోపము కనిపించలేదు. ఇంత భారి స్థాయిలో ఏర్పాట్లు చేసిన్నప్పటికి, ఇంత పెద్ద సంఖ్యలో జనం పాల్గొన్నప్పటికి నిర్వాహణలో ఎక్కడా ఎలాంటి పొరపాటు కనిపించలేదు. ఎక్కడా తగువు లాటలు, అల్లరులు జరగలేదు.” మరల ఇట్లనిరి: “ హజ్ చేసే అదృష్టం కూడ నాకు లభించింది. వివిధ ముస్లిం దేశాలలో నిర్వహించే సమావేశాలకు హాజరవుతుంటాను. కాని ఎక్కడా ఇలాంటి ఉత్తమమైనా, ప్రశంసనీయమైన ఏర్పాట్లును చూడలేదు. ఇక్కడ మనకు కనిపించే దృశ్యమే స్వచ్ఛమైన ఇస్లాం ధర్మమునకు ప్రతి రూపం.” మరల వారిట్లు తెల్పిరి: “ చిన్న చిన్న బాలలకు కూడ అసాధరణమైన క్రమ శిక్షణను నివ్వడం జరిగింది. మీకు ఏ విధముగా సహాయ పడగలము? అని బాలలు అడుచున్నారు. మేము కోరుకున్న దానిని సమకూర్చుతున్నారు. చిరునవ్వులు చిందించే ముఖముతో కలుస్తున్నారు. కేవలం ఒక్కసారియే కాదు, పదే పదే మా అవసరాలను గూర్చి ప్రశ్నించడం జరిగింది. ఈ జల్సాలో వివిధ దేశాల నుండి ప్రజలు పాల్గొన్నారు. అయినా కూడ ప్రతి ఒక్కరు పరస్పరం సోదరుల వలే లేదా ఆత్మీయుల వలే పలకరించు కుంటున్నారు. ఇట్టి కార్యక్రమములో మీరు అందరి కన్న ముందు ఉన్నారు.మీరే సన్మార్గంను అవలంభిస్తున్నారు. మీ వెంట దేవుని సహాయ సహకారములు గలవనే నమ్మకం నాకు ఉంది.” ( కాని కొందరు తమ ప్రాపంచిక గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లునని జల్సాలో పాల్గొనరు.) మరల ఇట్లనిరి: “ మా దేశంలో కూడ స్వచ్ఛమైన ఇస్లాం బోధనల వైపు మాకు మార్గదర్శనం చేయుటకై మీ జమాఅత్‌కు అన్ని విధాలుగా సహకరించాలని మేము తిరిగి వెళ్ళిన తరువాత మా ప్రభుత్వాలకు తెలియజేయుదుము.”

మరల ఘనీ కినాకరికి చెందిన జాతీయ పోలీస్ అకాడమి డైరెక్టర్ హసన్ కిటియా గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: “ నేను పోలీస్ శాఖకు చెందిన వాడిని. అందువలన నేను సెక్యూరిటి పరమైన విధి విధానాలను పరిశీలించాను. సెక్యూరిటి విభాగం వారు ఎంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. అందులో నాకు ఎలాంటి లోపము కనిపించ లేదు. అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారి ప్రసంగము ఆలకించిన తరువాత నేను ముస్లిం అయినందుకు గర్వపడుచున్నాను”.

మరల సేరలివన్‌కు చెందిన మరొక పార్లమెంట్ సభ్యుడు అలీ కలోకో గారు ఈ విధముగా తమ అభిప్రాయమును వెల్లడిస్తున్నారు: “ అహ్మదియ్యత్ ఇస్లాంకు ప్రతి రూపం. అహ్మదీ ముసల్మానులు శాంతి స్థాపన కోసం చేయుచున్న ప్రయత్నం నిజముగా ప్రశంసించ దగినది. నేడు ప్రపంచములో ఇస్లాం పేరును ఉగ్రవాద సంస్థగా ఉచ్చరించడం జరుగుతుంది. కాని అహ్మదీయులు ఆ విధానంను తప్పని నిరూపించుతున్నారు. జల్సా ఏర్పాట్లన్ని చాలా బాగున్నాయి. చిన్న పిల్లలు కూడ అతిథుల సేవలో ముందున్నారు. ఇది ఎంతో అద్భుతమైన విషయం. జమాఅత్ అహ్మదియ్య నిజాయితి నిరూపిత మవుటకు ఇదొక్క దృశ్యం చాలును.”

మరల తర్కమనిస్తాన్‌కు చెందిన మరొక మిత్రులు అబ్దుర్రషీద్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి:

“ సుమారు రెండు సంవత్సరాల క్రితం ఒక మిత్రునితో మీ జమాఅత్‌ను గూర్చి మరియు మీ జమాఅత్ నినాదంను గూర్చి అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు విన్నాను. తమ తల్లిదండ్రులు తమ కుటుంబ సభ్యులతో వ్యవహరించినట్లుగా నేను లండన్‌కు వచ్చినప్పటి నుండి ప్రేమాను రాగాలలో బంధీ అయ్యాను. నన్ను చాలా ప్రభావితం చేసిన, నా హృదయంపై చెరుగని ముద్ర వేసిన అంశాలలో ఒకటి రెండు అంశాలను గూర్చి నేను మీకు వివరించెదను. మేము తర్కమిస్తాన్ నుండి లండన్ చేరుకున్న రోజునే ముందుగా మమ్ము ఒక హోటల్‌కు తీసుకవెళ్ళడం జరిగింది. హోటల్‌కు చేరుకోవడంతో అక్కడ ముందుగానే ఎదరుచుస్తున్న సేవకులు కొందరు అస్సలాము అలైకుం తెల్పుచూ మీరు ప్రయాణం చేసి వచ్చారు, కావున మీ ఆకలి వేసి ఉంటుంది. అందుకే ముందుగా మీరు భోజనం చేసి కొద్ది సేపు విశ్రాంతి తీసుకొండి అని సూచించిరి. వారి ఈ ప్రవర్తనను చూడగానే నాకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక హదీస్ గుర్తుకు వచ్చింది. ఒక సమావేశ సమయంలో ఒక అతిథి రాగా, ఈ అతిథికి ఆతిథ్యం ఎవరు ఇవ్వగలరని సహబా (అనుచరులను)లను ప్రశ్నించగా, …………” ఈ విధముగా వారు ఆ ఆతిథ్యంను గూర్చిన పూర్తి హదీస్‌ను వినపించడం జరిగింది. మరల వారిట్లు తెల్పిరి: “ నేను జీవిత మంతయు అల్లాహ్ అనుగ్రహమును పొందుటకు ప్రయత్నించాను. కాని ఈ జల్సాలో పాల్గొన్న తరువాతనే నాకు ఆ దేవుని అనుగ్రహం లభించిందని గ్రహించగలిగాను. అల్లాహ్ తాలా కృప వలన అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమములో పాల్గొని బైఅత్ చేయు భాగ్యము కూడ నాకు లభించింది.” (వారు జల్సాలో పాల్గొని బైఅత్ కూడ చేసిరి.) నాతో భేటి అయినప్పుడు వారు ఎంతో ఉద్వేగమునకు లోనైరి. మరల ఇట్లనిరి: “ బైఅత్ చేస్తున్న సమయంలో నా కళ్ళలో నీళ్లు వచ్చాయి. నా తండ్రి మృతువాత పడినప్పుడు కూడ నాకు కన్నీళ్లు రాలేదు. చూడడానికి నా కన్నీళ్ళకు ఏ మాత్రం అర్థం లేనివిగానే కనిపించాయి. కాని మనస్సులో మాత్రం ఈ ప్రపంచములో ఒక నమ్మకం పుట్టింది, లక్షల సభ్యులు గల ఒక అసాధరణమైన జమాఅత్ ఈ ప్రపంచములో గలదు. అంతేగాకుండా ఈ జమాఅత్ తమ ఆచరణల ద్వారా ప్రతి సమస్యను, ప్రతి సంక్లిష్టతను ప్రపంచము నుండి దూరం చేయుటకు ఏ త్యాగానికైనా సిద్ధముగానే ఉన్నదనే భావన నాలో కల్గింది.”

మరల నూతన అహ్మదీయులు ఈ ప్రేమాభిమానాలను చూసినచో వారిలో గల విశ్వాసం మిక్కిలి పటిష్టమగును.

జమయికా నుండి జల్సాలో పాల్గొన్న ఒక నూతన అహ్మదీయురాలు “వినిసన్ విలిమస్” గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: “ జల్సా సాలానాలో ఖలీఫతుల్ మసీహ్ గారి ప్రసంగములు, మరియు అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమము ఎంతో ఉద్వేగ భరితముగా ఉన్నది. అంతేగాకా ఇక్కడ పని చేయుచున్న వారందరు స్వచ్ఛందముగా సేవ చేయుచున్నారని నేను తెలుసుకున్న తరువాత వీరికి ఇంతటి గొప్ప శిక్షణను ఇవ్వడానికి జమాఅత్ ఎన్ని కష్టాలను ఎదిరించినచో ఆలోచించినచో అర్థమవుతుంది. కాని ఈ సేవకులు నిస్వార్థముగా సేవ చేయడం చూసిన తరువాత ఇది వాస్తవానికి దేవుడు స్థాపించిన జమాఅత్‌యే అనే నమ్మకం ఏర్పడడంతో పాటు ఖలీపతుల్ మసీహ్ గారికి దేవుని సహాయ సహకారములు ప్రత్యక్షముగా అందుతాయనే విషయం కూడ అర్థమైనది. ప్రత్యేకముగా పార్కింగ్ విభాగము వారు అంత ఎండలో కూడ నిలబడి పార్కింగ్‌ను అదుపు చేయడంను చూసి నేను చాలా ఆశ్చర్యమునకు గురి అయ్యాను. ఈ దృష్యాన్ని నేను నా జీవితంలో ఎన్నడు మరచిపోను.”

అయివరీ కోస్ట్ నుండి ఒక పట్టణ మేయర్ జరాకియా దూపేజ్ గారిట్లు తమ అభిప్రాయమును తెల్పిరి: “నేను అహ్మదియ్య ఇస్లాంను స్వీకరించినప్పుడు ప్రజలు ఎన్నో విధాలుగా చెడుగా మాట్లాకొనిరి. ఇస్లాంను గూర్చి నాకు అంతగా విజ్ఞానం లేకుండెను. అందుకే అహ్మదీయులు ముసల్మానులేనా? కాదా? అని నేను ఎలా తెలుసుకోగలనని సంకోచంలో పడ్డాను. అంతేగాకుండా అహ్మదియ్యత్‌లో చేరి ఎక్కడైనా నేను తప్పు చేశానా? అని బాధ పడ్డాను. ఈ క్రమంలోనే నేను జమాఅత్ పదవిదారులతో సంప్రదించగా జమాఅత్‌ను ఇంకా క్లుప్తముగా, సుక్ష్మముగా పరివీలించి తెలుసుకొనుటకు వారు నన్ను జల్సాలో పాల్గొనుటకు ఆహ్వానించిరి. వారి ఆహ్వానం మేరకు జల్సాలో పాల్గొనగా ఇక్కడ నేను ఇస్లాం యొక్క వాస్తవమైన

రూపంను చూసాను. వర్తమాన ఖలీఫ గారు తమ ప్రతి ప్రసంగమును అల్లాహ్ మరియు అతని ప్రవక్త నామముతోనే ప్రారంభించేవారు. అతని ప్రవక్త నామముతోనే ముగించేవారు. జల్సా సాలానా కార్యక్రమాలను వీక్షించిన తరువాత అహ్మదీయులు ముస్లింలా? కాదా? అనే నా ప్రశ్నలకు తగిన సమాధానం కూడ నాకు లభించింది. నేను బైఅత్ చేయడం సరైన ప్రక్రియయే అనే నమ్మకం కుదిరింది. అహ్మదీయులే స్వచ్ఛమైన ముస్లింలు. ఈ విషయములో నేను చాలా సంతృప్తి చెందాను. అహ్మదీయుల పనులన్ని పవిత్ర ఖుర్ఆన్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదేశాలకు పూర్తి అనుగుణముగానే ఉన్నాయి."

మరల బిలీజ్ రాజధాని బెల్మోపాన్ నుండి విచ్చేసిన మేయర్ ఖాలిద్ బిలాల్ తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: "జల్సాలో పాల్గొనడం వాస్తవానికి ఎంతో అద్భుతముగా ఉంది. జమాఅత్ సేవకులందరు కేవలం నాకే సేవ చేయుచున్నారని అని తలపించినది. ఈ అనుభవము ఇస్లాంను గూర్చి ఇంకా తెలుసుకోవాలనే కుతుహలాన్ని నా మదిలో రేకెత్తించింది. నేను నా దేశానికి ఈ జల్సా నుండి ప్రేమానురాగాలు, సోదర భావంను వెంట తీసుక వెళ్ళుచున్నాను. ఈ వ్యవహారము నాకు అనేక చోట్ల పదే పదే కనిపించినది. మా దేశ ప్రజలకు పంచడం కోసం మీ ప్రేమాభిమానాలను ఒక సీసాలో పట్టుకపోవు అవకాశం ఉన్నచో ఎంత భాగుండును." మరల ఇట్లనిరి: "జల్సా ఏర్పాట్లు ఎంతో ఉన్నత ప్రామాణికమును పోలి ఉన్నవి. నన్ను స్వాగతించిన విధానమును నేను ఎల్లప్పుడు గుర్తుంచుకుంటాను. మీరు నన్ను ఇక్కడికి ఆహ్వానించినందుకు నేను ఎల్లప్పటికి మీ అతిథినై ఉంటాను. ఒకరోజు నేను సభా ప్రాంగణములో ఒంటరిగానే ఉన్నాను. ఆ సమయంలో కొందరు యువకులు నా వద్దకు వచ్చిరి. నేను బయటి దేశం నుండి వచ్చాను కావున నన్ను ఒంటరిగా చూసి నాకు తోడు ఉండుటకై వచ్చారనే విషయంను నేను గ్రహించాను. ఈ విషయం నా హృదయముపై చెరగని ముద్రను వేసింది. అతిథులతో ఏ విధముగా వ్యవహరించాలనే విషయం ఇక్కడి యువకులకు భాగా తెలుసు."

మరల అంతర్జాతీయ బైఅత్ నిర్వాహన వలన కూడ ఇతరులు ప్రభావితం చెందుతారు. ఒక సంఘటనను నేను ముందుగానే ప్రస్తావించాను, మరొక సంఘటనను ఇప్పుడు మీ ముందు ప్రస్తావించెదను. కిరోషియన్ పార్లమెంట్ సభ్యుడు జల్సాలో పాల్గొన్నాడు. వారి నామము ఓచ్ కోయిక్ డుమాంగో వారు తమ అభిప్రాయమును అంతర్జాతీయ బైఅత్ దృశ్యంను అధారము చేసుకొని ఇట్లు వెల్లడించిరి: "అంతర్జాతీయ బైఅత్ నిర్వాహణ నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. నేను క్రైస్తవ ధర్మపు శాంతి సమావేశాలలో అనేక సార్లు పాల్గొన్నాను. కాని స్వచ్ఛతతో, ధార్మిక సాంప్రధాయికతతో, సంకల్పముతో జమాఅత్ అహ్మదియ్య బైఅత్ కార్యక్రమములో పాల్గొన్నట్లుగా నేను మరే కార్యక్రమములో చూడలేదు. ఇంతటి మహత్తరమైన కార్యక్రమమును నేను నా జీవితంలో ఎన్నడు మరచిపోలేను."

మరల మరొక డాక్టర్ హాని రిష్వాన్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. "నేను అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమము సమయంలో జల్సా ప్రాంగణములోకి అడుగు పెట్టాను. ప్రజలు జల్సా ప్రాంగణంలో నుండి బయట చాలా దూరం వరకు వరసలో నిలబడి ఉండిరి. ఈ దృశ్యంను చూసి చాలా ప్రభావితుడినైనాను." మరల వారిట్లు తెల్పిరి: "మా దేశంలో ఇంతటి క్రమ శిక్షణ, కట్టు దిట్టత సాధ్యము కాదు. నేను బైఅత్ చేయుటకు నిలబడి ఉన్న ఒక క్రమంలో నిలబడి ప్రాయశ్చిత్త పడుచూ అరబి పదాలను ఉచ్చరించసాగితిని." (వారు కేవలం అందరి వలే పదాలు ఉచ్చరించిరి. అంతేగాని వారు బైఅత్ చేయలేదు, అది కేవలం వారికి కల్గిన ఉద్వేగం మాత్రమే). మరల ఇట్లనిరి: "ఏది ఏమైనప్పటికి ఈ అంశంను గూర్చి నేను ఆలోచించెదను."

ప్రెస్ & మీడియా దృష్టి కూడ మన వైపు మళ్ళింది. జల్సా వాతవరణంతో ప్రభావితులై ఇక్కడి మీడియా & ప్రెస్ వారు కూడ ఇస్లాంను గూర్చి వాస్తవ సందేశమును అందించే తప్పని పరిస్థితి ఏర్పడింది.

ఫ్రాన్స్‌కు చెందిన ఒక వార్త పత్రిక "లెబ్రేషన్" కు చెందిన ఒక జర్నలిస్ట్ సోనియా దేలే సాలే గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. "నేను ఇక్కడికి చేరుకోగానే నాకు చాలా ఇబ్బంది కల్గింది. ఎందుకనగా ఇక్కడ స్త్రీ, పురుషులకు వేరు వేరుగా ఏర్పాట్లు చేయడమైనది. కాని నేను జల్సా పరిసర ప్రాంతాలను పర్యవేక్షించగా మహిళలకు బదులుగా పురుషులు వంటలు చేయుచున్నారు. ఆ తరువాత నేను మహిళల జల్సా ప్రాంగణంలోకి ప్రవేశించి అక్కడ కొంత సమయం మహిళలతో గడపగా, వారికి వేరుగా ఏర్పాట్లు చేసినందున వారు ఎంతో స్వేచ్ఛను పొందుతున్న విషయంను తెలుసుకున్నాను. అన్నింటిని మించి మహిళలకు పూర్తి స్వేచ్ఛ, ఆధిపత్యం గలదు. వారు వారి ఇష్టానుసారం తమ తమ పనులను చేయుచుండిరి." (ఇక్కడి విద్యనభ్యసిస్తున్న మన విద్యార్థిని విద్యార్థులు తమ స్వేచ్ఛను హరిస్తున్నారని భావించేవారు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ఇతరులు కూడ మన పద్దతులనే ఇష్టపడుచున్నారు.)

మరల బోలివియా జాతీయ న్యూస్ చానల్‌కు చెందిన ఒక జర్నలిస్ట్ తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: "పశ్చిమ దేశాల దృష్టి ఇస్లాం ధర్మము మహిళలను చిన్న చూపు చూస్తుంది. స్త్రీలకు ఎలాంటి గౌరవం కల్పించదు. కాని నేను జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారిని ఉన్నత విద్యలో ఉన్నత స్థానంను సాధించిన వారికి బహుమతులను ఇవ్వడం ఇక్కడ చూసాను. ప్రతి మహిళను వారి నామముతో గౌరవంగా వేదికపైకి ఆహ్వానించడం జరిగింది. ఈ విషయమును నేను మా పత్రికలో వ్రాయాలనే అభిలాష నా హృదయంలో కల్గింది. ప్రపంచములో గల మార్గదర్శకులలో ఇప్పటి వరకు ఎవరైనా మహిళలను ఉద్దేశించి ప్రత్యేకముగా ప్రసంగించారా? అలా ఎన్నడు జరగలేదు."

మరొక పాత్రికేయురాలు బైఅత్ సందర్భములో బైఅత్ పదాలు అందరితో పాటు ఉచ్చరించినది. ఈ విషయమై వారిని ప్రశ్నించగా వారిట్లు సమాధాన మిచ్చిరి: "ఆ సమయంలో నాకు ఏమైందో నాకు సరిగా తెలియదు. కాని నా జీవితంలో ఇలాంటి భావాలను, ఉద్వేగాలను నేను ఎన్నడు ఆస్వాదించ లేదు. నాకు తెలియ కుండానే నేను ఆ పదాలను ఉచ్చరించడం ప్రారంభించాను. ఇలాంటి కార్యక్రమాలలో సభికుల మనోభావాలను ప్రేరేపించుటకు మ్యూజిక్ చాలా అవసరమని నేను నిన్నటి వరకు భావించేదానిని. మ్యూజిక్ లేకుండా ఇతరుల మనోభావాలను ఉత్తేజ పర్చలేము అనేది నా ఆలోచన. కాని అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమములో అహ్మదీయుల హృదయాల నుండి ఆ భావాలు స్వయముగా వెలువడుచుండెను. వారికి ఎలాంటి మ్యూజిక్ అవసరం లేదనే విషయంను ఇక్కడ గ్రహించాను."

బోలియో దేశం నుండి వచ్చిన మరొక పాత్రికేయురాలు "కార్లోస్ జమి ఓరియాస్" గారు ఈ విధముగా తమ అభిప్రాయమును వెల్లడించిరి: " శాంతి, సామరస్య స్థాపన కోసం జమాఅత్ అహ్మదియ్య చేయుచున్న కృషి, ప్రయత్నం నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందేశం నేటి ప్రపంచము కోసం ఎంతో ప్రాధాన్యమైనది, ఎంతో ప్రఖ్యాతి గాంచినది. వివిధ ధార్మికులను, జాతుల నాయకులను, వివిధ సాంస్కృతిగల వారిని ఇస్లాం ధర్మ బోధనల ప్రకారం ఏకం చేయాలనే ఆకాంక్ష ఎంతో అభినందించదగినది.

ప్రో॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

ఇంతటి విశృత స్థాయిలో చేపట్టుచున్న ఏర్పాట్లన్నియు కూడ స్వచ్ఛందముగా, సేవాదృక్పథంతో చేపట్టడం కూడ చాలా ఆశ్చర్యకరమైన విషయం. త్రికరణ శుద్ధి, పటిష్ట విశ్వాసం, గట్టి పట్టుదల ఉన్నచో ఎంతటి కఠినమైన పని అయినా సులువుగా చేయగలమని వీరి ఆచరణ ద్వారా తెలుస్తుంది. అహ్మదియ్య జమాఅత్ ఇమాం స్త్రీ, పురుషుల హక్కులను, బాధ్యతలను గూర్చి తెలియజేయుచు ప్రసంగించారు. ఆ ప్రసంగం ద్వారా నాలో ఉన్న ఎన్నో అనుమానములు నివృత్తి అయినవి. అంతేగాకా వారి ప్రసంగం ద్వారా ఇస్లాం బోధనలలో గల వాస్తవికత, వివేకం కూడ నాపై బహిర్గతమైనది. అహ్మదియ మహిళలు ఉన్నత విజయాలను సాధించడం కూడ ఎంతో ప్రశంసనీయమైన విషయం. ప్రపంచ శాంతి కోసం స్త్రీ, పురుషులు ఇరువురు పాటుపడాలని దీని ద్వార తెలుస్తుంది. ముందుగా గృహాల పరముగా, ఆ తరువాత సమాజం పరముగా, ఆ తరువాత దేశ పరముగా, ఆ తరువాత ప్రపంచ పరముగా పాటు పడాలని అనే విషయంను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి." మరల ఇట్లనిరి: " జమాఅత్ ప్రజలకు ముగింపు ప్రసంగము ఎంత అవసరమో అంతకు రెట్టింపు అవసరము ప్రపంచమునకు గలదు".

మొత్తానికి ఏది ఏమైప్పటికి సేవకుల ప్రభావం తప్పకుండా ఇతరులపై పడుతుంది. ప్రతి న్యాయ ప్రియుడు ఈ విషయంను అంగీకరించును. ఇలా నిశబ్ధ వాతవరణం ద్వారా ఇస్లాం ప్రచారం చేసిన సేవలకులకు, జల్సాలో పాల్గొన్నవారందరికి అల్లాహ్ తాలా తగిన ప్రతిఫలం అదించుగాకా!. మనము ప్రత్యేకముగా వేల సంఖ్యలో సేవలందించిన సేవకులను అనగా పిల్లలు, యువకులు, స్త్రీ, పురుషులు, వృద్ధులను గూర్చి దుఆలు చేస్తుండాలి. ఈ సంవత్సరము వర్షం కారణముగా కొన్ని ఏర్పాట్లు సరిగా చేయలేక పోయాము. సాధారణముగా కొన్ని ఏర్పాట్లు పూర్తిగా ఉండవు. అయినా కూడ సేవకులు ఎంతో చాకచక్యంతో వ్యవహరిస్తు ఆ లోటును తెలియకుండా చేశారు. కొన్ని సందర్భాలలో నీళ్ళ పంపిణి కూడ నిలిచిపోయినది. అయినా కూడ ఈ లోటును తెలియకుండా సర్ధుబాటు చేయడం జరిగింది. జల్సాలో పాల్గొన్న వారందరు వారి సదభిప్రాయాలను తెలుపుచూ నాకు లేఖలు వ్రాసారు. కాని కొందరు లోపాలను చూపుతూ లేఖలు వ్రాసిరి. తాత్కాలికముగా ఇంతటి భారి స్థాయిలో నిర్వహించే సమావేశాలలో చిన్న చిన్న లోపాలు ఉంటాయని నేను ముందుగానే తెల్పినాను. కావున స్వచ్ఛందముగా సేవ చేసిన కార్యకర్తలు, సేవకులందరు మన కృతజ్ఞతలకు అర్హులే. లోపాలను చూపుతూ నాకు వచ్చిన లేఖలను నేను నిర్వాహణ అధికారులకు పంపుచున్నాను. వారు ఆయా లోపాలను " ప్రత్యేక పుస్తకం" పొందుపర్చగలరు. ఈ సూచనలు రాబోవు జల్సా కార్యక్రమాలను ఉత్తమముగా నిర్వహించుటకు సహాయ పడును.

అదే విధముగా ప్రేస్ & మీడియా వారు కూడ ఈ సంవత్సరము చాలా సమయం వరకు జల్సా కార్యక్రమాలను ప్రసారం చేశారు, పత్రికలలో ప్రచురించారు. మీడియా ద్వారా జల్సా సాలాన కార్యక్రమాలను గూర్చి 358 వార్తలు ప్రసారం చేయడమైనది. ఇంకా ప్రసారాలు జరుగుతూ ఉన్నాయి. మీడియా ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాల ద్వారా 36 మిలియన్ మంది ప్రజల వరకు జమాఅత్ సందేశం చేరినది. టీ.వి మరియు రేడియో ద్వారా 31 మిలియన్ ప్రసారాలు, ప్రచరణల ద్వారా 2 మిలియన్ ప్రజల వరకు సందేశం చేరినది. ఇవియే గాకుండా సోషల్ మీడియా ద్వారా 58 మిలియన్ ప్రజల వరకు జమాఅత్ సందేశం అందినది. ఎం.టి.ఏ ద్వారా ప్రసారమైన నా జల్సా ముగింపు ప్రసంగమును 2 లక్షల 50 వేల మంది ప్రజలు ఆలకించారు. ఈ విధముగా పూర్తి స్థాయిలో అన్ని మాధ్యమాల ద్వారా సుమారు 128 మిలియన్ మంది ప్రజల వరకు జమాఅత్ సందేశం చేరినది.

Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

జల్సా కార్యక్రమాలను ప్రసారం చేసిన మీడియాలలో బి.బి.సి, టి.వి, బి.బి.సి రేడియో, ఐ టి.వి, ఇండిపెండెంట్ పత్రిక, ది టైమ్స్, సండే ఎక్స్‌ప్రెస్, లండన్ ఈవినింగ్ స్టాండర్డ్, న్యూయార్క్ టైమ్స్, మరియు ఫేస్ బుక్ లైవ్ అసోసియేటడ్ ప్రెస్, ప్రెస్ అసోసియేసన్స్, స్పేనీజ్ న్యూస్ ఏజన్సీ ఈ. ఎఫ్. ఈ, ఇండియన్ న్యూస్ ఏజన్సీ పి.టి.వి, ప్రెంచ్ న్యూస్ లిబ్రేషన్ మరియు యూనిలేటెడ్ మొ॥నవి ప్రసారం చేయగా, వార్త పత్రికలు ప్రచురించాయి.

మొత్తానికి ప్రెస్ & మీడియా ద్వారా ప్రపంచములో ఇంత పెద్ద మొత్తములో జమాఅత్ అమ్మదియ్య సందేశము మరియు ఇస్లాం బోధనలు ప్రసారమైనందున, ప్రచురితమైనందున మనమందరం అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపవలెను.

ఆఫ్రీకాలో కూడ జల్సా సాలానా కార్యక్రమాలు ప్రసారమైనాయి. ఆఫ్రికాలో ఆఫ్రికా ఎం.టి.ఏ కాకుండా అక్కడి ప్రాంతీయ 10 చానల్స్‌లో జల్సా కార్యక్రమాలు ప్రసారమైనాయి. ఆఫ్రికా ఖండంలోని వివిధ దేశాలలో ప్రసారమైన కార్యక్రమాలను ఏకం చేసినచో అవి 150 గంటల ప్రసారాలు అవును. ఆయా చానల్స్ ద్వారా కూడ సుమారు 60 మిలియన్‌ల ప్రజలు జల్సా కార్యక్రమాలను తిలకించారు. ఆ 10 చానల్స్ మాత్రం అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమమును. నా ప్రసంగాలను, ఇతర ఉపన్యాసము లన్నింటిని నిర్వ్యామముగా ప్రసారం చేసినవి. సేరోలేవన్ జాతీయ టీ.వి చానల్ వారు జల్సా సాలానా మూడు రోజుల కార్యక్రమాన్ని సుమారు 100 గంటల పాటు ప్రసారం చేసింది. అదే విధముగా బో మరియు కేనిమా టీ.వి చానల్స్ జల్సా కార్యక్రమాలను ప్రసారం చేయడం కోసం ఏకముగా తమ కార్యక్రమాలన్నింటిని రద్దు చేసుకున్నవి. ఈ విధముగా అక్కడి ఇతర ప్రజలు, అహ్మదీయులు అందరు మూడు రోజుల జల్సా కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారాల ద్వారా నిర్వ్యామముగా వీక్షించడం జరిగింది. గేంభీయాలో మొదటి సారిగా అక్కడి జాతీయ టీ.వి చానల్ జల్సా సాలానా ఉపన్యాసాలను, మరి కొన్ని ఇతర కార్యక్రమాలను ప్రసారం చేసింది.

జల్సా సాలానా కార్యక్రమాలనే గాకుండా బి.బి.సి యుంగేండా సివేలి భాషలో జల్సా సాలానా కార్యక్రమాలను ప్రసారం చేసింది. అక్కడి ప్రాంతములో ఈ కార్యక్రమాలను చాలా అధికముగా చూడడం జరిగింది. సుమారు 20 మిలియన్‌ల ప్రజలు ఈ కార్యక్రమాలను చూసారు. ఘూనా జాతీయ టెలివిజన్

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

మరియు రేడియో మరియు న్యూస్ స్టోరీస్ ద్వారా బహుశా 5 మిలియన్ల వరకు సందేశం అందినది. ఆఫ్రికా మీడియా మరియు వార్త పత్రికల ద్వారా జల్సా సాలానా యు.కే వార్తలు 35 మిలియన్ ప్రజల వరకు చేరినవి.

ఇది కేవలం దేవుని అనుగ్రహం వలనే సాధ్యమైనది. ఇందులో మన ప్రయత్నం చాలా తక్కువగా ఉంటుంది. ఎంత తక్కువ ప్రయత్నం చేసినను మన ప్రెస్ & మీడియాకు కూడ కృతజ్ఞతలు తెలుపుచున్నాను. ఇతర దేశాలలో కూడ ప్రెస్ & మీడియా విభాగం చాలా వరకు ప్రయత్నాలు చేసింది. అల్లాహ్ తాలా వారందరికి ప్రతిఫలమును ఇచ్చు గాకా!. ఈ వార్తలు విశృత స్థాయిలో ప్రచారనకు దోహద పడుతాయి. జమాఅత్ ప్రచారం జరుగుతుంది. మనము మన బాధ్యతలను ఎల్లప్పుడు నెరవేర్చు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు ప్రసాదించు గాకా!. దేవుని అనుగ్రహమును పొందుటకు మనము ఎల్లప్పుడు ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిస్తూ తమ బాధ్యతలను నెరవేర్చు భాగ్యమును ప్రసాదించు గాకా!.

ఇవియే గాకా మరొక విషయమును నేను మీ ముందు ప్రస్తావించ దలుచుకున్నాను. గత సంవత్సరము వలే ఈ సంవత్సరము కూడ కెనడా నుండి 350 మంది సేవకులు వచ్చారు. వారందరు స్వచ్చందముగా జల్సా పరికరాలను, సామాగ్రిని తొలగించి ఎక్కడి వస్తువులను అక్కడికి చేర్చారు. ఈ సంవత్సరము వారందరు ఒక చార్టర్డ్ విమానంలో ఇక్కడికి వచ్చారు. వారందరు చాలా భాగా పని చేసారు. గత నాలుగు ఐదు రోజులుగా వారు పనులు చేస్తునే ఉన్నారు. జల్సా ముగిసిన తరువాత నుండి నిన్నటి వరకు వారు పనులు వివిధ పనులలోనే మునిగి యున్నారు. అల్లాహ్ తాలా దయ వలన చాలా వరకు వారు ఆ పనిని పూర్తి చేశారు. మిగిలిన కొద్ది పాటి పనులను నేటి నుండి యు.కే యువకులు చేయుచున్నారు. నిన్నటి నుండే వారు ప్రారంభించారు. అల్లాహ్ తాలా వారందరికి ప్రతిఫలమును ఇవ్వు గాకా!. కెనడా యువకులు జల్సాకు కొన్ని రోజుల ముందే వచ్చారు. వారు జల్సా కార్యక్రమాలను శ్రద్ధతో విన్నారని నేను భావిస్తున్నాను. ఒకవేళ వారు వినలేనిచో వారు చాలా పెద్ద పొరపాటు చేశారు. అందుకే ఇకపై వారు మరల జల్సాకు ముందుగా వచ్చినచో జల్సా మూడు రోజుల కార్యక్రమాలను పూర్తిగా వినుటకు ప్రయత్నించాలి. ఆ తరువాత సామాగ్రిని ప్రోగు చేయు పనిలో నిమగ్నం కావాలి. అల్లాహ్ తాలా సేవలందించిన యువతి, యువకులందరికి ప్రతిఫలములు నిచ్చుగాకా!. ఈ జల్సా ద్వారా మనము నేర్చుకున్న విషయాలను మన జీవితంలో భాగముగా తీర్చిదిద్దుకొను భాగ్యమును ప్రసాదించు గాకా!. (ఆమీన్).

నమాజ్‌ల తరువాత కొన్ని జనాజ నమాజ్‌లను చదువించెదను.

మొదటి జనాజ గౌ॥ సాహిబ్జాది జకియా భేగం గారిది. వీరు కర్నల్ మిర్జా దావూద్ అహ్మద్ గారి శ్రీమతి, మరియు హజ్రత్ నవాబ్ అమతుల్ హఫీజ్ భేగం మరియు నవాబ్ అబ్దుల్లా ఖాన్ గార్ల కుమార్తే. వీరు జులై 23వ తేదిన తాహిర్ హార్ట్ ఇన్‌స్టూట్యూట్‌లో 94 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

వీరి భర్త అనగా కర్నల్ మిర్జా దావూద్ అహ్మద్ గారు హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ గారి చిన్న కుమారుడు. ఈ విధముగా ఈ శ్రీ॥ శే॥ వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనమరాలు (కుమార్తే కూతురు) కాగా, మనువడి (కుమారుని కుమారుడు) శ్రీమతి. గత మూడు నాలుగు సంవత్సరాలుగా చాలా అనారోగ్యముగా ఉండిరి. గత కొన్ని నెలలుగా వీరు హస్పటల్‌లో చేర్పించబడిరి. అల్లాహ్ తాలా కృప వలన వీరు వసియ్యత్ కూడ చేసిరి. చాలా పురాతన వసియ్యత్ వీరిది. వీరికి 5 గురు కుమార్తేలు. అమతుష్షాఫి గారు వీరు గౌ॥ మహమూద్ అహ్మద్ ఖాన్ గారి శ్రీమతి. వీరు కూడ హజ్రత్ నవాబ్ ముభారకా భేగం గారి మనువడు. రెండవ కుమార్తే అమతుల్ నాసిర్ . వీరు సయ్యద్ షాహిద్ అహ్మద్ గారి శ్రీమతి. మూడవ కుమార్తే అమతుల్ ముసవ్విర్ గారు, వీరు డాక్టర్ నూరీ గారి శ్రీమతి గారు. నాలుగువ కుమార్తే అమతుల్ మఆజ్ గారు వీరు అమెరికాలో నివాసం ఉంటున్న మంజూరు రహ్మాన్ గారి శ్రీమతి. ఐదవ కుమార్తే అమతుల్ నసీర్ నఫత్ గారు, వీరు రాజా అబ్దుల్ మలిక్ గారి శ్రీమతి. అల్లాహ్ తాలా వారి సంతానాన్ని కూడ సత్కార్యములలో, పుణ్య ఫలములలో ముందుండు భాగ్యమును ప్రసాదించు గాకా!. తమ పూర్వికుల సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కూడ వీరికి ప్రసాదించు గాకా!. (ఆమీన్).

గౌ॥ జకియా భేగం గారు కరాచిలో ముహమ్మద్ అలి సొసైటికి మహిళ అధ్యక్షురాలిగా కూడ సేవలందించిరి. కొహాట్‌లో నివాసం ఏర్పర్చుకున్న రోజులలో కూడ అక్కడి మహిళ అధ్యక్షురాలిగా సేవలందించు భాగ్యమును పొందిరి. నవాబ్ అమతుల్ హఫీజ్ గారు తమ పిల్లలను ఉద్దేశించి వ్రాసిన వ్యాసములో వీరిని పొగడుచూ చాలా వ్రాసిరి. నవాబ్ అబ్దుల్లా ఖాన్ గారు మరణించిన తరువాత వీరు వారి తల్లి గారికి చాలా వరకు సేవ చేసిరి. ఈ విషయంను వారు చాలా గొప్పగా వర్ణించిరి. డాక్టర్ నూరి గారు వీరిని గూర్చి ఇలా వ్రాసిరి: వీరు ఆతిథ్యంలో చాలా ముందుండే వారు. ఎలాంటి భేదభావము లేకుండా వీరు అందరికి ఆతిథ్య మర్యాధలు చేసేవారు. అందిరిని సాధరముగా ఆహ్వానించే వారు. మరల డాక్టర్ నూరి గారు తన విషయంను ప్రస్తావిస్తూ ఇట్లు వ్రాసిరి: నేను పదవి విరమణ పొందిన తరువాత జమాఅత్‌కు జీవితం అంకితం చేయగా " ఒకవేళ నాకు కుమారుడు ఉన్నచో నేను కూడ అతనిని జమాఅత్‌కు అంకితం చేసేదానిని, కాని నేడు నీ జీవిత అంకితంతో నా ఆకాంక్ష పూర్తి అయినదని వీరు నాకు లేఖ వ్రాసిరి. అల్లాహ్ తాలా వారికి ఉన్నత స్థాయిని ప్రసాదించు గాకా!, తన కరుణను, దయను వారిపై కురిపించు గాకా! (ఆమీన్).

రెండవ జనాజ నమాజ్ గౌ॥ తారీఖ్ మస్ ఊద్ మురబ్బి సిల్‌సిలా గారిది. వీరు గౌ॥ మసుఊద్ అహ్మద్ తాహిర్ గారి కుమారుడు. వీరు నజారత్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియాలో మరబ్బిగా సేవలందించు చుండిరి. జులై 24వ తేదిన రబ్వాలో విధ్యుత్ ఘాతానికి గురై 27 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారి వంశంలో జమాఅత్ అహ్మదియ్య వారి ముత్తాత గారైన మెహర్ భక్ష్ గారి ద్వారా వ్యాపించినది. వీరి ముత్తాత కాశ్మీర్‌లో గల రాజోరి ప్రాంతానికి చెందిన వారు. మెహర్ భక్ష్ గారు 1920వ సంత్సరములో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) గారి హస్తముపై బైఅత్ చేసి జమాఅత్‌లో చేరిరి. తారీఖ్ మస్‌వూద్ గారు 2007 తాలిముల్ ఇస్లాం హై స్కూల్ రబ్వాలో 10వ తరగతి పూర్తి చేసుకొని జామిఆలో ప్రవేశం పొందిరి. 2014లో జామిఆ ఉత్తీర్ణులైరి. ఆ తరువాత 2016లో 12వ తరగతి పూర్తి చేసిరి. వీరు నవ యువ మురబ్బి గారు. అయినా కూడా వీరు చాలా స్వచ్ఛత గలవారు, మంచి వ్యక్తిత్వం గలవారు, తల్లి దండ్రుల క్షేమములను చూసుకునే వారు. మిత్రుల గూర్చి ఆలోచించేవారు. పేదలకు సహాయం అందించేవారు. చాలా మంది పేదవారు ఈ విషయమును తరువాత తెల్పిరి. వారికి లభించే చిన్నపాటి మొత్తంలో






కూడ పేదలకు సహాయం అందించుటకు కొంత ధనాన్ని వెచ్చించేవారు. మరుసటి రోజు వారి వివాహం నిశ్చయించబడి యుండెను. కాని అంతకు ముందే అల్లాహ్ తాలా వారిని తన వద్దకు తీసుకవెళ్ళిరి. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచుగాకా!. వారిపై తన కరుణను, దయను కురిపించు గాకా!. వీరు కూడ వసియ్యత్ చేసిరి. వీరి కుటుంబములో వీరి తల్లిదండ్రులతో పాటు ముగ్గురు సోదరులు, గౌ॥ అష్ఫాఖ్ అహ్మద్ జఫర్ గారు, సర్ఫరాజ్ అహ్మద్ జావేద్ గారు, అతా ఉర్రహ్మాన్ గారుతో పాటు ఒక సోదరి ఫౌజియా మస్ఊద్ గారు గలరు. వారి తల్లి వారిని గూర్చి ఈ విధముగా వ్రాసిరి: చందాలలో వారు స్వయముగా అధికముగా చెల్లించడమే గాకుండా మమ్మి కూడ అధికముగా చెల్లించమని ప్రోత్సహించేవాడు. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానం గలవాడు. చాలా మంచి వ్యక్తి. సమూహిక నమాజ్‌లు క్రమం తప్పకుండా సల్పేవాడు. మురబ్బి కాక ముందు నుండే కుటుంబీకులను కూడ సామూహిక నమాజ్‌లను క్రమం తప్పకుండా సల్పవలెనని సూచించేవాడు. ఫజర్ నమాజ్ తరువాత పవిత్ర ఖుర్‌ఆన్ పఠణమును క్రమం తప్పకుండా చేసేవాడు. అతనిని చూసినచో మా నిర్లక్షంపై మాకే సిగ్గు వేసేది. ఎంతో ప్రేమతో పలకరించేవారు. ఎంతో విధేయత గల కుమారుడు. కుటుంబీకులతో, తల్లిదండ్రులతో ఎన్నడు భేదాభిప్రాయం పడలేదు. ఒకవేళ ఇతరులలో భేధాభిప్రాయాలు ఏర్పడినచో ఎంతో ఓర్పుతో వారి భేదాభిప్రాయాలను దూరం చేసేవాడు. ఖిలాఫత్ పట్ల చాలా గౌరవం గలవాడు. ఎక్కడైనా, ఎప్పుడైనా జమాఅత్ వ్యవస్థను గూర్చి, ఖిలాఫత్ వ్యవస్థను గూర్చి చులకనగా ఎవరూన మాట్లాడినచో ముందుగా వారిని అడ్డుకునేవాడు, అలా కానిచో అక్కడి నుండి వచ్చేవాడు. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచుగాకా!. వారి తల్లిదండ్రులకు సహనం వహించు శక్తిని ప్రసాదించు గాకా!. (ఆమీన్).

మూడవ జనాజ నమాజ్ గౌ॥ షకీల్ అహ్మద్ మునీర్ గారిది. వీరు పూర్వపు ఆస్ట్రేలియా మిష్నరి ఇంచార్జ్ గారు. వీరు ప్రస్తుతం కరాచిలో ఉంటున్నారు. వీరు 31 జులై వ తేదిన 85 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరికి పవిత్ర ఖుర్‌ఆన్‌ను మఅవూరి భాషలో అనువాదము చేయు భాగ్యము కూడ లభించినది. వీరు ఇండియాలోని బిహార్ రాష్ట్రానికి చెందిన ముంఘీర్ ప్రాంతానికి చెందినవారు. వీరి తండ్రి గారైనా హకీం ఖలీల్ అహ్మద్ గారు బిహార్ రాష్ట్రపు ప్రారంభపు అహ్మదీయులలో ఒకరు. వీరు 1906వ సంవత్సరములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిరి. కాని వీరు హుజూర్ గారి హస్తముపై బైఅత్ చేయలేక పోయిరి. వీరి తండ్రి గారికి కూడ నాజిరే తాఅల్లిమ్‌గా 10 సంవత్సరాలు సేవ చేయు భాగ్యము లభించినది. గౌ॥ షకీల్ అహ్మద్ మునీర్ గారు తమ ప్రాథమిక విద్యభ్యాసంను తాలిముల్ ఇస్లాం హై స్కూల్ ఖాదియన్ మరియు తాలిముల్ ఇస్లాం కళాశాల లాహోర్ నుండి పూర్తి చేసిరి. ఆ తరువాత ఢాకా నుండి ఎం.ఎస్. సి ఫిజిక్స్‌లో డిగ్రి పూర్తి చేసిరి. ఆ తరువాత వీరికి విద్యాశాఖతో అనుబంధము ఏర్పడినది. పశ్చిమ ఆఫ్రికా దేశాలలో చాలా కాలం సేవలందించిరి. ఆ సమయంలో ధార్మిక సేవ కూడ చేసేవారు. నైజీరియాకు చెందిన ఫేడరల్ మినిస్ట్రి ఆఫ్ ఎడుకేషన్‌లో చీఫ్ ఎడుకేషన్ ఆఫిసర్‌గా కూడ బాధ్యతలు చేపట్టిరి. నైజీరియా తూర్పు ప్రాంతాలలో గల అహ్మదియ్యా మిషన్ వారిలో సుమారు 8 సంవత్సరాల వరకు ప్రాంతీయ అధ్యక్షులుగా కూడ సేవలందించిరి. వారు వారి శ్రీమతి కలసి నుస్రత్ జహాఁ పథకం ద్వారా ప్రారంభం కావలసిన స్కూల్ మరియు కళాశాలతో కూడిన నుస్రత్ జహాఁ అకాడమి వా ను కూడ ప్రారంభించిరి. వీరికి ప్రచారం చేసే అలవాటు అధికముగా గలదు. నైజీరియాలో రెండు అంతర్జాతీయ శాంతి సదస్సులను కూడ విజయవంతముగా నిర్వహించిరి. ఆ కాలంలో వారు ఇస్లాం మరియు క్రైస్తవ ధర్మమును గూర్చి చాలా పుస్తకములను రచించిరి. వారు రచించిన కొన్ని పుస్తకాలు పేర్లు ఈ విధముగా గలవు. "ఇస్లాం ఇన్ స్పేయిన్" ప్రోవుడ్ అండ్ అదర్ డిస్కవరీస్ అబౌట్ జీసెస్, ద రిఫార్మ్ తాలిముల్ ఇస్లాం కోర్స్. నైజీరియాలో మన ఆధీనంలోకి ఒక చర్చి వచ్చిన తరువాత దానిపై వీరే ఒక మిషన్ హౌజ్‌ను నిర్మింపజేసిరి. ఒక స్వప్నం ఫలితముగా వారు తమను తాము జీవిత అంకితమునకు ముందుకు వచ్చిరి. వారి దరఖాస్తును నాలుగవ ఖలీఫా గారు ఆమోదిస్తూ వారిని ఆస్ట్రేలియాకు మొదటి జాతీయ అధ్యక్షులుగా, మిష్నరి ఇంచార్జ్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసిరి. అందువలన వీరు జులై 5, 1985న ఆస్ట్రేలియాకు ప్రయాణం చేసిరి. ఆస్ట్రేలియా వెళ్ళుటకు వీరి కోసం వీజా తీసుకొనుటలో చాలా ఇబ్బందులు ఎదురైనాయి. ముసల్మాను ముబల్లిఘ్‌కు విజా ఇచ్చేవారు కాదు. మొత్తానికి డాక్టర్ ఏజాజుల్ హఖ్ గారి ప్రయత్నం వలన వీరికి వీజా లభించింది. ఆ విధముగా వీరు తమ సేవలను అక్కడ ప్రారంభించిరి. ఆస్ట్రేలియాలో నిర్మించిన అందమైన మస్జిద్ బైతుల్ హాది నిర్మాణంలో చాలా వరకు వీరి ప్రమేయం ఉండెను. సెప్టెంబర్ 30, 1983 తేదిన నాలుగవ ఖలీఫా గారు ఆ మస్జిద్‌కు శంకుస్థాపన చేసిరి. జమాఅత్ ఆర్థిక పరిస్థితులు సరిగా లేకున్నను వారు ఆ నిర్మాణంను పూర్తి చేయించిరి. శ్రమదానం ద్వార మస్జిద్ పనులు చేయించారు. వీరు కూడ స్వయముగా శ్రమదానంలో పాల్గొనేవారు. ఒకసారి పని చేయుచున్న సమయంలో నిచ్చెనపై నుండి కూడ క్రింద పడిరి. వారి చేతి వెముక విరిగినది. అయినా కూడ వారు మస్జిద్ నిర్మాణ పనులను కొనసాగించిరి. ఈ విధముగా ఒక అందమైన, పెద్ద మస్జిద్ అక్కడ నిర్మించబడినది. వారు వెళ్ళిన సమయంలో అక్కడ ఏ మాత్రం జాగా లేకుండెను. కేవలం ఒక రేకుల షెడ్ మాత్రమే ఉండేది. ఆ షేడ్‌లోని ఒక భాగంలో నమాజ్ సల్పేవారు, మరొ భాగంలో ఈ భార్య, భర్తలు ఉండేవారు. అలాంటి ప్రాంతములో వారు ఉండిరి. చాలా త్యాగం చేశారు. 1991లో మరల వారి నియామకం నైజీరియాలో జరిగింది. ఇలారోలో వారు జామిఅ అహ్మదియ్యా ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిరి. 1989లో జమాఅత్ అహ్మదియ్యా శత దినోత్సవాల ఉత్సహం సందర్భముగా నాలుగవ ఖలీఫా గారు ఎన్నుకోబడిన పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను 100 భాషలలో అనువాదము చేయాలని సూచించిరి. ఆస్ట్రేలియాకు మావోరి భాషలో అనువాదము చేయించే బాధ్యతను అప్పగించిరి. వారు చేయించిన అనువాదపు ప్రామాణికము సరిగా లేకుండెను. అంతేగాకా బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీంను మవోరి భాషలో అనువాదము చేసినవారు " ఇన్ ద నేమ్ ఆఫ్ జీసెస్" అని చేయడం జరిగింది. దీనిని చూసిన వీరు అనువాదము సరిగా చేయబడలేదని నాలుగవ ఖలీఫా గారికి లేఖ వ్రాసిరి. అందువలన వీరు వృద్ధాప్యంలో మావోరి భాషను నేర్చుకొని, పవిత్ర ఖుర్‌ఆన్ మొత్తంను అనువదించిరి. 2013లో నేను నైజీరియా పర్యటనకు వెళ్ళినప్పుడు అక్కడి నైజీరియా రాజుకు మావోరి అనువాద భాషలో గల పవిత్ర ఖుర్‌ఆన్‌ను బహుకరించడం జరిగింది. ఆ కార్యక్రమములో కూడ వీరు పాల్గొనిరి. ఎంతో విధేయత గలవారు, నిస్వార్థపరులు. విద్యాపరముగా ఏనాడు గర్వమును ప్రదర్శించలేదు. పవిత్ర ఖుర్‌ఆన్‌ను అనువదించి నందుకు తనకు ఒక ప్రత్యేక గుర్తింపు కావాలని ఏనాడు ఆశించలేదు. ప్రపంచ పరముగా చాలా సంపాధించుకొనిరి. పదవి విరమణ తరువాత ఎలాంటి అలవెన్స్ లేకుండానే వీరు మిష్నరిగా సేవలందించిరి. అల్లాహ్ తాలా వీరికి తన కరుణతో సత్కరించుగాకా!, వీరి స్థాయిని పెంచుగాకా!. వీరి శ్రీమతికి కూడ సహనం, ఓర్పు ప్రసాదించుగాకా!. ఇక ముందు కూడ నిస్వార్థపరమైన, విధేయత గల ఇలాంటి మిష్నరీలను అల్లాహ్ తాలా మనకు అనుగ్రహించుగాకా!. (ఆమీన్).

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

يَاأَيَّتُهَا النَّفْسُ الْمُطْمَئِنَّةُ ارْجِعِي إِلَى رَبِّكِ رَاضِيَةً مَّرْضِيَّةً فَادْخُلِي فِي عِبَادِي وَادْخُلِي جَنَّتِي

(అల్ ఫజర్:28–31) అనగా ఓ సంతృప్తి ఆత్మా! సంతోషించుచు, సంతోషమును పొందుచు తమ ప్రభువు వైపు తిరిగి పొమ్ము, నుక నా దాసులలో చేరిపొమ్ము, నా స్వర్గములో చేరిపొమ్ము.

మరొక ప్రఖ్యాత శ్లోకము గలదు. అనగా దేవుని ఉనికి ఒక్కటే. కాని విభిన్న నామములతో అతన్ని పిలుస్తారు.

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లనెను. اَللّٰهُ لَاۤ اِلٰهَ اِلَّا هُوَ لَهُ الْاَسْمَآءُ الْحُسْنٰى (తాహా:9) అనగా అల్లాహ్ అతనికి తప్ప మరో ఆరాధ్య దైవము లేదు. అందమైన నామములన్ని అతనివే.

భగవత్ గీతాలో ఏకైక దేవుని ఏ లక్షణములు ప్రస్తావించబడినవో అవే పవిత్ర ఖుర్ఆన్‌లో గలవు. అనగా మానవ జీవిత ఉద్దేశము దేవుడే, అతడు సంరక్షకుడు, అతడు అధినేత, అతడు సాక్షి. అతడే ఆశ్రమము, శరణము, అతడే నిజమైన మిత్రుడు, అతడే మొదలు, అతడే అంతము. అతడే నిధి, అతడే స్వయంభువు, సర్వ స్థితికి కారణడు.

అనగా గీతాలో ప్రస్తావించబడిన లక్షణములన్నియు పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావించబడినవే. శ్రీ కృష్ణ మహరాజ్ వలె శ్రీ రాంచందర్ జీ మహరాజ్ కూడ అల్లాహ్ తఆలా అవతారులు, సందేశహరులు, భారత దేశ వాసులను పాపముల నుండి పవిత్రులుగా చేయుటకు అల్లాహ్ తఆలా తరపున అవతరించబడిన అవతారులే. కాని వారిని విశ్వసించేవారు కూడ శ్రీ కృష్ణ వలె దేవునిగా నిర్ణయించి వారిని పూజించడం మొదలు పెట్టినారు. వాస్తవానికి వీరిద్దరు ఎన్నడు దేవునిగా ప్రకటించుకోలేదు. తమను తాము మానవులుగా పేర్కొన్నారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ దైవాదేశానుసారము ఇట్లు ప్రకటించుకొనిరి. قُلْ اِنَّمَاۤ اَنَا بَشَرٌ مِّثْلُكُمْ అనగా నేను మీ వలె ఒక మానవున్నే.

శ్రీ రాంచదర్ మహరాజ్ కూడ ఇట్లనిరి. అనగా నేను తనను తాను కేవలం ఒక మానవునిగా, దశరథ్ కుమారునిగా మాత్రమే ఎరుగుదును. (యుద్ధ కాండము: 11:117)

ఇంకా శ్రీ రాంచదర్ మహరాజ్ స్వయముగా తనను తాను ఏకైక దేవుని సేవలో సమర్పించుచు ఇట్లనిరి. అనగా ప్రపంచమంతా ఆశ్రయము, కేంద్రము ఆ ఏకైక, సాటి లేని దేవుని శరణములో గలదు. నన్ను నేను సమర్పించుచున్నాను. అల్లాహ్ కొరకు నేను నా బంధువులను, నగదును, ధనమును వీడుచున్నాను. నా జీవితమంతయు, నా విశ్రాంతి మొత్తము దేవునికి అప్పగించుచున్నాను. (యుద్ధ కాండము:19:5–7)

శ్రీ కృష్ణ మహరాజ్ అల్లాహ్ తఆలా సందేశహరుడు, అవతారుడు, దైవ ఏకత్వవాదిగా యున్నట్లే శ్రీ రాంచందర్ మహరాజ్ కూడ అల్లాహ్ తఆలాపై నమ్మకము కలిగియుండిరి. వారు ఎన్నడు తనను తాను దేవునిగా ప్రకటించుకోలేదు. ఒక మానవునిగా పేర్కొని దైవ ఏకత్వ వాదిగా తనను ఏకైక దేవునికి అప్పగించిరి. అనగా వారు స్వయముగా ఒక సంపూర్ణ మానవులుగా యుండిరి.

**క్రైస్తవ మతము:**

గౌ॥ శ్రోతలారా! ఇదే విధముగా హ॥జ్రత్ మూసా అలైహిస్సలాంపైన అవతరించిన శాసన పుస్తకము తౌరాత్ కూడ దైవ ఏకత్వమును బోధించును. వారి తరువాత వచ్చిన అనేక సందేశహరులు అలైహిముస్సలాం కూడ మూసా బోధనలను వ్యాపించుచు దైవ ఏకత్వమును బోధించెను. తుదకు మూసా పరంపరలో చివరి ప్రవక్త హ॥జ్రత్ ఈసా అలైహిస్సలాం కూడ దైవ ఏకత్వమును బోధించిరి. కనుక ఇంజీల్‌లో పదే పదే దైవ ఏకత్వమును బోధించిరి. కేవలం కొన్ని సూచనలను మాత్రమే మీ ముందు ప్రవేశపెట్టుచున్నాను.

యుహన్నా ఇంజల్‌లో ఇట్లు వ్రాసి యున్నది. ఏకైక సత్యమైన దేవుడవైన నిన్ను, నీవు పంపిన యుసు మసీహ్‌ని గుర్తించగడమే శాశ్వతమైన జీవితము. (యుహన్నా 3:17) అనగా దేవుడు ఒక్కడే. ఆకాశము భూమిలో అనేకులు దేవుళ్లు అనబడతారు. చాలా దేవుళ్లుగా పేర్కొనబడినారు. కాని మా దృష్టిలో దేవుడు ఒక్కడే యున్నాడు. (గ్రంథియో 6, 4:8)

ఇంకా ఇట్లు వ్రాసియున్నది. ప్రపంచమును, దాని వస్తువులన్నిటిని పుట్టించిన ఆకాశము, భూమికి అధినేత అయిన దేవుడు చేతులతో సిద్ధమైన మందిరములలో యుండడు. (ఆమాల్ 17:24)

గౌ॥ పాఠకులారా! హ॥జ్రత్ యుసు మసీహ్ దైవ ఏకత్వ బోధనకు విరుద్ధముగా ప్రస్తుత క్రైస్తవ మతములో కొనసాగుచున్న అన్యారాధన విశ్వాసము తస్లీస్ (త్రిమూర్తి) ను తరువాత క్రైస్తవులు మొదలు పెట్టినారు. పోలూస్ రసూల్ దీనికి బాధ్యుడు. క్రైస్తవ మతములో అన్యారాధన విశ్వాసమును చేర్చినాడు. కనుక ప్రపంచ ప్రఖ్యాత శాస్త్ర వేత్త ఇస్‌హాఖ్ న్యూటన్ గురించి ఇట్లు అంటుంటారు. వారు మొదట వారసత్వములో లభించిన క్రైస్తవ విశ్వాసములకు కట్టుబడి యుండిరి. కాని తరువాత వారు తమ విశ్వాసమును తెలివి, నిదర్శనముతో పరీక్షించి, వివేకముతో విజ్ఞానముతో పరిశీలించగా తస్లీస్ విశ్వాసము బూటకమని నిరూపితమైనది. దానిని వారు బహిరంగంగా వ్యక్తపరచడం మొదలు పెట్టిరి. అప్పుడు ఇస్‌హాఖ్ న్యూటన్ కేంబ్రిడ్జ్ యూనివర్సిటిలో College of the holy and undivided trinity నకు ఫెలో గా ఎన్నికైరి. కాని వారు తస్లీస్‌నకు విరుద్ధముగా తమ అభిప్రాయమును ప్రస్థావించడం మొదలు పెట్టినప్పుడు వారు తమ విశ్వాసమును వీడాలని లేదా తమ అభిప్రాయాలను వీడి తాను బద్ధ క్రైస్తవుడనని ప్రమాణము చేయాలని బలవంతము చేయబడిరి. కాని వారు College of the holy and undivided trinity ఫెలోషిప్‌ను వదిలి పెట్టుటకే ప్రాధాన్యతనిచ్చిరి. దాని ఫలితముగా వారికి లభించే భారీ వార్షిక ఉపకార వేతనమును పోగొట్టుకోవలసి వచ్చినది. వాస్తవమేమనగా క్రైస్తవ మత తస్లీస్ విశ్వాసమునకు హ॥జ్రత్ యుసు మసీహ్ దైవ ఏకత్వ బోధనతో ఎలాంటి సంబంధము లేనే లేదు.

**బాబా నానక్ దైవ ఏకత్వ బోధన:**

ఈ కాలములో బాబా నానక్ గారు కూడ ఇదే దోధనను అందించిరి. గురు గ్రంథ్ సాహెబ్‌లో ఒక చోట ఇట్లు వ్రాసి యున్నది.

اوّل اللہ نور پایا قدرت دے سب بندے    اک نور تے سب جگ اُپجیا کون بھلے کون مندے

(గురు గ్రంథ్ సాహెబ్:1349) అనగా దైవుని ఉనికి ప్రథమం. అతని కాంతి, శక్తితోనే మానవులందరున్నారు. ఒకే కాంతితో ప్రపంచమంతా పుట్టినది. కనుక ఒకరిని మంచి, మరొకరిని చెడు అని అనుట సమంజసము కాదు. అందరిని ప్రేమించుటయే దేవున్ని ప్రేమించుట అనబడును.

పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక చోట్ల ఈ అంశము విభిన్న రకాలుగా ప్రస్తావించబడెను. ఒక చోట అల్లాహ్ తఆలా ఇట్లనెను. اَللّٰهُ نُوْرُ السَّمٰوٰتِ وَالْاَرْضِ (అన్నూర్) అనగా అల్లాహ్‌యే ఆకాశముల, భూమి కాంతి. అనగా ప్రతి చోట ఆ వాహె గురు అల్లాహ్ తఆలా మహిమ గలదు. గురు గ్రంథ్ సాహెబ్‌లో 188వ పుట పూడి ముహల్ల ఐదులో వ్రాసి యున్నదాని అనువాదమిట్లు గలదు. ఎవరైతే తన వాహె గురు అల్లాహ్‌ను ఆరాధించరో వారి జీవితము పనికిరానిది. వారు స్వయముగా మరణింతురు. గురుగ్రంథ్ సాహెబ్‌లో మరో చోట ఇట్లు వ్రాసియున్నది. తనను తాను త్యాగము చేసినప్పుడే దేవుడు భేటి అగును. దీనిని మించిన వివేకవంతమైన విషయము మరేమి యుండును. (పుట 722)

తరువాత గురు గ్రంథ్ సాహెబ్ పుట 9లో ఆసా ముహల్ల ఒకటిలో ఇట్లు వ్రాసి యున్నది. నిజమైన దేవుని నామ ఆకలి నాకు కలుగుతుంది. నా బాధలు, కష్టములన్నియు దేవుని నామ ఆకలితో దూరమగును. ఇంకను ఇట్లనెను. "తనలో గర్వమును నశింపజేయుము. అనంతరం దేవున్ని గుర్తించుము. తద్వారా దేవుని ప్రియులుగా మారుతారు." (గురు గ్రంథ్ సాహెబ్ ఆసా ముహల్లహ్ పుట 377)

పవిత్ర ఖుర్ఆన్ కూడ ఇదే.

إِنَّ الَّذِيْنَ يَسْتَكْبِرُوْنَ عَنْ عِبَادَتِيْ سَيَدْخُلُوْنَ جَهَنَّمَ دَاخِرِيْنَ (అల్ ముమిన్ :61) అనగా నా ఆరాధన చేయుటకు తమను అతీతులని భావించువారు తప్పక అవమానమునకు గురి అయి నరకములో ప్రవేశింతురు.

హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

جو خاک میں ملے اسے ملتا ہے آشنا    اے آزمانے والے یہ نسخہ بھی آزما
چھوڑ و غرور و کبر تقوٰی اسی میں ہے    ہو جاؤ خاک مرضئ مولٰی اسی میں ہے

అనగా మట్టిలో కలిసినవానికే ఆ మిత్రుడు లభించును. ఓ పరీక్షించువాడా! ఈ చిట్కాను కూడ పరీక్షించుము. గర్వము, అహంకారమును వీడుము. ఇందులోనే దైవ భీతి గలదు. మట్టి అగుము. ఇందులో దేవుని ప్రీతి గలదు.

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, **Vol. 2. Thursday, 07 sep 2017 Issue No. 36**

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com

**ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)**

# అల్లాహ్ తఆలా ఉనికి (దైవ ఏకత్వము - ప్రపంచ మతాలు)

**ఉపన్యాసము : వార్షిక బహిరంగ సభ ఖాదియాన్,**

**ఉపన్యాసకులు: గౌ॥ జహీర్ అహ్మద్ ఖాదిమ్, అడీష్నల్ నాజిర్ దావతె ఇలల్లాహ్ దక్షిణ భారత్ ఖాదియాన్**

قُلْ يَا أَهْلَ الْكِتَابِ تَعَالَوْا إِلَىٰ كَلِمَةٍ سَوَاءٍ بَيْنَنَا وَبَيْنَكُمْ أَلَّا نَعْبُدَ إِلَّا اللَّهَ وَلَا نُشْرِكَ بِهِ شَيْئًا وَلَا يَتَّخِذَ بَعْضُنَا بَعْضًا أَرْبَابًا مِنْ دُونِ اللَّهِ فَإِنْ تَوَلَّوْا فَقُولُوا اشْهَدُوا بِأَنَّا مُسْلِمُونَ۔

(ఆలె ఇమ్రాన్:65)

کس قدر ظاہر ہے نور اُس مَبدأُ الأنوار کا — بن رہا ہے سارا عالم آئینہ ابصار کا
چاند کو کل دیکھ کر میں سخت بے کل ہوگیا — کیونکہ کچھ کچھ تھا نشاں اُس میں جمالِ یار کا
ہے عَجب جلوہ تری قدرت کا پیارے ہر طرف — جس طرف دیکھیں وہی رہ ہے ترے دیدار کا

కాంతుల ప్రత్యక్ష కేంద్రమైన అతని కాంతి ఎంత స్పష్టమైనది. ప్రపంచమంతయు ఆ కాంతులకు దర్పణమగుచున్నది. నిన్న చంద్రున్ని చూచి నేను చాలా ఆశ్చర్యపడ్డాను. ఎందుకనగా అందులో స్నేహితుని సౌందర్య చిహ్నముండెను. ఓ ప్రియతమా! నలు వైపుల నీ శక్తి మహిమ విచిత్రముగా యున్నది. ఎటు చూచినా నిన్ను తిలకించే దారియే కనిపించుచున్నది. (దుర్రె సమీన్)

అల్లాహ్ తఆలా మానవున్ని సర్వోన్నత ప్రాణిగా సృష్టించి అతని జన్మ ఉద్దేశము وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنْسَ إِلَّا لِيَعْبُدُونِ అని సూచించెను. అనగా నేను మానవుని వివిధ దశలను నా ప్రార్థన కొరకు మాత్రమే, సంపూర్ణ దాసుడగుటకే పుట్టించినాను.

అల్లాహ్ తఆలాను సరియైన రీతిలో ప్రార్థించు, అతని సంపూర్ణ, విధేయ దాసునిగా అగుటకు మొదట అతన్ని గుర్తించి, అతని ఉనికి, లక్షణముల జ్ఞానము కొంత మేరకు పొందవలసిన అవసరమున్నది. ఇందుకు ప్రతి కాలములో, ప్రతి దేశము, జాతిలో సమయానుసారము తమ ప్రవక్తలను పంపు ఏర్పాటు అతడు స్వయముగా చేసినాడు. తద్వారా మానవుడు అతని జ్ఞానమును పొంది, అతనితో సంబంధమును ఏర్పరచుకోవచ్చును.

దీని గురించి అల్లాహ్ తఆలా ఇట్లనెను.

وَلَقَدْ بَعَثْنَا فِي كُلِّ أُمَّةٍ رَسُولًا أَنِ اعْبُدُوا اللَّهَ وَاجْتَنِبُوا الطَّاغُوتَ (అన్నహ్ల్:37) అనగా నిశ్చయముగా ప్రతి పక్షములో ఒక ప్రవక్తను మేము పంపితిమి. అల్లాహ్‌ను ఆరాధించుము, విగ్రహాల దరి చేరకుము. (అని వారు ఉపదేశించుచుండిరి) ఈ రకంగా వివిధ ప్రాంతములు, వివిధ కాలములు, వివిధ ప్రజలలో అవతరించిన ఋషి, ముని, అవతారులు, సందేశహరుల సంయుక్త బోధన దైవ ఏకత్వమును కలిగియుండెను. ఫలితముగా దైవ ఏకత్వమే సర్వ మతాలకు పునాది, వాటి బోధనల సారాంశమైనది.

గౌ॥ పాఠకులారా! దైవ ఏకత్వమనగా ఏమిటో మొదట మనము చూడవలసిన అవసరమున్నది. ఈ కాలపు అవతారుడు, దైవ జ్ఞాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవ ఏకత్వమును వర్ణించుచు ఇట్లనిరి.

"ఏ అంగీకారముతో మోక్షము ముడిపడియున్నదో, మనతో అల్లాహ్ తఆలా ఆశించు నిజమైన దైవ ఏకత్వ అంగీకారము ఏమనగా అల్లాహ్ తఆలాను అతని ఉనికిపరంగా ఏ వస్తువును కూడ అనగా విగ్రహము కావచ్చును, మానవుడు కావచ్చును, సూర్యుడు కావచ్చును, చంద్రుడు కావచ్చును లేదా తన మనసు కావచ్చును లేదా తన ప్రణాళిక, కుట్ర, మోసము నుండి పవిత్రునిగా భావించుట. అతనకెదురుగా ఏ శక్తివంతున్ని భావించకూడదు, ఏ ఆహార నొసంగున్ని నమ్మకూడదు, ఏ గౌరవమిచ్చువానిని, అవమానించువానిని ఆలోచించకూడదు, ఏ సహాయకున్ని, ఏ సానుభూతిపరున్ని అంగీకరించక పోవడం. రెండవదవదేమనగా తన ప్రేమను అతనికి ప్రత్యేకించడం, తన ప్రార్థనను అతనికే కేటాయించడం, తన నిరాడంబరతను అతనికే కేటాయించడం, తన ఆశలను అతనితోనే జోడించడం, తన భయమును అతనికే పరిమితం చేయడం. ఏ దైవ ఏకత్వము కూడ ఈ మూడు రకాల విశిష్టత లేనిదే సంపూర్ణము కాదు. ఒకటి ఉనికి పరంగా దైవ ఏకత్వము. అనగా అతని ఉనికికి పోటీగా సకల వస్తువులను శూన్యముగా భావించడం, మిగతా వాటన్నిటిని నాశనమగు, వాస్తవరహితమైనవిగా భావించడం. రెండవది లక్షణముల పరంగా దైవ ఏకత్వము. అనగా సంరక్షణ, దైవత్వ లక్షణాలు అల్లాహ్‌కు తప్ప మరెవ్వరికి అంగీకరించకూడదు, బాహ్యములో వివిధ సంరక్షకులు, ప్రయోజకులుగా కనిపించే వారందరు అతనిచే కొనసాగుచున్న వ్యవస్థ అని నమ్మడం. మూడవది తన ప్రేమ, స్వచ్ఛత పరంగా దైవ ఏకత్వము. అనగా ప్రేమ మొ॥ వంటి ప్రార్థన విషయాలలో మరెవ్వరిని చేర్చకపోవడం, అతనిలోనే లీనమవడం".

(సిరాజుద్దీన్ ఈసాయి కె చార్ సవాలౌంకా జవాబ్ – రూహాని ఖజాయిన్ 12/349,350)

ఇంతకు మించి దైవ ఏకత్వ సంపూర్ణ, స్పష్టమైన పరిచయం చేయరాదు.

గౌ॥ శ్రోతలారా! మనము వివిధ ధర్మములను పరిశీలించినప్పుడు ప్రతి ధర్మపు ప్రాథమిక బోధన దైవ ఏకత్వముపై యున్నదని స్పష్టముగానే తెలుస్తున్నది. అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను.

وَاسْأَلْ مَنْ أَرْسَلْنَا مِنْ قَبْلِكَ مِنْ رُسُلِنَا أَجَعَلْنَا مِنْ دُونِ الرَّحْمَٰنِ آلِهَةً يُعْبَدُونَ۔

(జుఖ్రుఫ్:46) అనగా మేము నీ కంటే ముందు తమ ప్రవక్తలలో నుండి పంపినవారిని ఇట్లడుగుము. మేము దయామయునికి తప్ప మరో ఆరాధ్య దైవములను చేసివుంటిమా ? వారి ఆరాధనా చేయబడుచుండెనా ?

అల్లాహ్ తఆలా అనుగ్రహముతో నేనిప్పుడు సమయానుసారము హిందు మతము, క్రైస్తవ, సిక్కు, ఇస్లాం మతాల బోధనలను మాత్రమే వివరింతును.

**హిందు మతము:**

అన్నిటి కంటే ముందు నేను శ్రీ కృష్ణ మహరాజ్ బోధన వైపు ప్రజల దృష్టిని మరల్చదలచితిని. శ్రీ కృష్ణ తన శిష్యుడు అర్జున్ ద్వార దైవ ఏకత్వ బోధనను ఇట్లు తెలిపిరి.

అనగా విశ్వవ్యాప్తముగా ఈశ్వరుడే యున్నాడు. అతడే ఆత్మలను శరీరములలో ప్రవేశింపజేసి విశ్వమునంతటిని తన శక్తితో నిడిపించును. ఓ అర్జునా! అతనిని పూర్తిగా శరణు పొందుము. అతని అనుగ్రహముచే నీవు దివ్యమైన శాంతిని, దివ్యము, శాశ్వతమైన స్థానమును పొందుదువు. (భగవత్ గీతా అధ్యా:18, శ్లో॥61,62)

పవిత్ర ఖుర్ఆన్ కూడ ఇదే బోధనను ఇచ్చెను.

وَمَنْ يَتَوَكَّلْ عَلَى اللَّهِ فَهُوَ حَسْبُهُ۔ అనగా అల్లాహ్ తఆలాను పూర్తిగా నమ్మి, విశ్వసించి అతని శరణములో వచ్చునో అతనికి ఆ ఉనికియే సరి పోవును. అల్లాహ్ ఇట్లనెను.

**( 11 వ పేజిలో చదువుము)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz